RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శుక్రవారం, నవంబరు 6, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 176 | పేజీలు: 8 | వెల : రూ.1



‘ఆర్ఆర్ ట్యాక్స్’ నిజమైతే చర్యలేవి?

మోదీ, అమిత్ షాలకు కేటీఆర్ ప్రశ్న

బీజేపీ, కాంగ్రెస్ మధ్య అంతర్గత అవగాహన ఉందని ఆరోపణ



ఎల్‌నినో, వాతావరణ మార్పులపై

తెలంగాణ క్లైమేట్ కాంక్లేవ్

డిసెంబర్ 8న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రత్యేక సదస్సు

హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పుల కారణంగా ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా డిసెంబర్ 8న తెలంగాణ క్లైమేట్ కాంక్లేవ్ నిర్వహించనున్నారు. కరువు పరిస్థితులు, వ్యవసాయంపై ప్రభావం, తాగునీటి భద్రత, అధిక ఉష్ణోగ్రతలు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ఈ సదస్సులో చర్చించనున్నారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమ్మిట్ వేదిక, ప్రదర్శనశాలలు, అంతర్జాతీయ ప్రతినిధుల ఆహ్వానాలు, వివిధ కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. ప్రతి ప్రతినిధికి ప్రత్యేక లైజనింగ్ అధికారిని నియమించాలని, వారికి ముందుగానే పూర్తి సమాచారం అందించాలని సీఎం ఆదేశించారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించడంతోపాటు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనకు ఆసక్తి చూపే కంపెనీల ప్రతినిధులకు ప్రత్యేక ఆహ్వానాలు పంపాలని, నవంబర్ 15 నాటికి సమ్మిట్ ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గత ఏడాది తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌తో పోలిస్తే ఈసారి విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. గతంలో ఒక ఎక్స్‌పో హాల్ ఉండగా, ఈసారి ఆరు ప్రదర్శనశాలలను ఏర్పాటు చేస్తున్నారు. రక్షా ఎక్స్‌పో, ఇండియా జాయ్, స్టార్టప్ పెవిలియన్, ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్ ఎక్స్‌పో, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రదర్శన, తెలంగాణ పెవిలియన్, ఎడ్యుకేషన్ ఎక్స్‌పోతోపాటు క్లైమేట్ కాంక్లేవ్ నిర్వహించనున్నారు. రక్షా ఎక్స్‌పోలో రక్షణ, ఏరోస్పేస్, అంతరిక్షం, సైబర్ సెక్యూరిటీ రంగాలకు చెందిన పరికరాలు, డ్రోన్లు, రోబోటిక్స్ ప్రదర్శించనున్నారు. ఇప్పటివరకు 49 సంస్థలు పాల్గొనేందుకు ఆసక్తి చూపాయి. స్టార్టప్ పెవిలియన్‌లో 136 స్టార్టప్‌ల ఆవిష్కరణలను ప్రదర్శించనున్నారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్ ఎక్స్‌పోలో 60 కంపెనీలు పాల్గొననున్నాయి. వ్యవసాయ రంగంలో ఆధునిక సాగు పద్ధతులు, డ్రోన్లు, పాడి, మత్స్య, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, చేనేత, బతుకమ్మ, కాకతీయుల శిల్పకళతోపాటు రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలను



ప్రతిబింబించేలా తెలంగాణ పెవిలియన్‌ను రూపొందిస్తున్నారు. విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక చర్చలు నిర్వహించనున్నారు. ‘నర్సరీ నుంచి ఆక్స్‌ఫర్డ్ వరకు’ తెలంగాణ విద్యారంగ ప్రస్థానాన్ని ఎడ్యుకేషన్ ఎక్స్‌పోలో ప్రదర్శించాలని సీఎం సూచించారు. మూడు రోజుల సమ్మిట్‌లో నాలుగు ప్రధాన హాళ్లలో 52 రంగాలవారీ సమావేశాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం 25 రంగాలవారీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిళ్లను ఏర్పాటు చేశారు. ఏర్పాట్ల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘానికి సీఎం సూచించారు.

వాతావరణ మార్పులపై ఐదు ప్రధాన అంశాలు

డిసెంబర్ 8న నిర్వహించనున్న తెలంగాణ క్లైమేట్ కాంక్లేవ్‌లో సుమారు 200 మంది శాస్త్రవేత్తలు, రైతులు, వివిధ రంగాల నిపుణులు పాల్గొననున్నారు. కరువును తట్టుకునే వ్యవసాయం, పశుసంరక్షణ, తాగునీటి భద్రత, అధిక ఉష్ణోగ్రతల నుంచి రక్షణ, అడవులు--జీవవైవిధ్య పరిరక్షణ, వ్యర్థాలను సంపదగా మార్చడం వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. వాతావరణ మార్పుల కారణంగా ఇప్పటికే ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలతోపాటు దీర్ఘకాలిక కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో కరువు, వాతావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రత్యేక వ్యూహాన్ని రూపొందించడంలో ఈ కాంక్లేవ్ కీలకంగా ఉండాలని సూచించారు. ఈ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి..

కేబినెట్ కీలక నిర్ణయాలు

2.25 లక్షల ఇళ్లలో
‘మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి’ వేడుకలు

ప్రతి కుటుంబానికి
రూ.5 లక్షల జీవిత బీమా పథకం

కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులు..
ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్లు

హైదరాబాద్, నవంబర్ 5:లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగిన 38వ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో దీపావళి వేడుకలు నిర్వహించడం, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించడం, కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులు, ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్ల ఏర్పాటు తదితర అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వేడుకలు

‘మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి’ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలో ఇప్పటికే 2.25 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయినట్లు ప్రభుత్వం వెల్లడించింది. నిర్మాణం పూర్తయిన అన్ని ఇళ్లలో లబ్ధిదారులతో కలిసి మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు దీపావళి వేడుకల్లో పాల్గొనాలని సూచించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని నవంబర్ 19న సిద్దిపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించి ‘ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా’ పథకాన్ని ప్రారంభించాలని కేబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించడం ఈ పథకం లక్ష్యం. ఇదే వేదికపై ఇందిరమ్మ చీరల పంపిణీని కూడా ప్రారంభించనున్నారు. నవంబర్ 20 నుంచి 30 వరకు ఇందిరమ్మ కమిటీలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులు సేకరిస్తాయి. తహసీల్దార్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు వాటిని స్వీకరిస్తారు.

కాళేశ్వరం బ్యారేజీలకు మరమ్మతులు

కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల ప్రధాన లోపాలపై జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ) సూచనలకు అనుగుణంగా పరీక్షలు నిర్వహించినట్లు

మెట్రో-ఆర్టీసీ కామన్ పాస్
ధరల తగ్గింపునకు ప్రభుత్వం కసరత్తు

రోజువారీ పాస్ రూ.400 నుంచి రూ.325కు తగ్గించే యోచన

నెలవారీ పాస్ ధర రూ.4 వేల నుంచి ద
రూ.4,500 మధ్యకు.. దీపావళి నుంచి అమలయ్యే అవకాశం



హైదరాబాద్, నవంబర్ 5: హైదరాబాద్ నగర ప్రయాణికులకు ఊరట కల్పించే దిశగా మెట్రో రైలు, ఆర్టీసీ కామన్ పాస్ ధరలను తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం పాస్‌ల ధరలు అధికంగా ఉన్నాయన్న ప్రయాణికుల అభిప్రాయాల నేపథ్యంలో ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సవరించిన ధరలు దీపావళి నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుతం రోజువారీ కామన్ పాస్ ధర రూ.400గా ఉండగా, దాన్ని రూ.325కు తగ్గించాలని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. నెలవారీ పాస్ ధరను రూ.8,500 నుంచి రూ.4,000--4,500 మధ్యకు తగ్గించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రతిపాదనలు అమలైతే నెలవారీ పాస్ ధర దాదాపు సగానికి తగ్గుతుంది. నగరంలో ప్రజా రవాణాను ప్రోత్సహించడంతో పాటు ప్రైవేటు వాహనాల వినియోగాన్ని తగ్గించాలనే లక్ష్యంతో అక్టోబర్ ప్రారంభంలో ప్రభుత్వం కామన్ పాస్‌ను ప్రవేశపెట్టింది. ఈ పాస్‌తో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో మెట్రో రైళ్లు, ఆర్టీసీ సిటీ బస్సుల్లో అపరిమితంగా ప్రయాణించవచ్చు. అయితే పుష్పక్ ఏసీ బస్సులకు ఈ సౌకర్యం వర్తించదు. ప్రస్తుత ధరలు సామాన్య, మధ్యతరగతి ప్రయాణికులకు భారంగా మారడంతో పాస్‌ల వినియోగంపై ఆశించిన స్పందన రాలేదని అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో ధరల సవరణపై మెట్రో, ఆర్టీసీ అధికారులు చర్చలు జరుపుతున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులతో తదుపరి సమావేశాల అనంతరం తుది ధరలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



తిరుమల లడ్డూ కేసు
విచారణ ఏపీలోనే

కేసు బదిలీ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

ప్రస్తుత దశలో బదిలీకి తగిన కారణాలు లేవని స్పష్టీకరణ

న్యూఢిల్లీ: తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసు విచారణను ఆంధ్రప్రదేశ్ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. కేసు బదిలీ కోరుతూ నిందితుల్లో ఒకరు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ప్రస్తుత దశలో విచారణను మరో రాష్ట్రానికి మార్చాల్సినంత బలమైన కారణాలు కనిపించడం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మహారాష్ట్రకు చెందిన మాల్గంగా మిల్క్ అండ్ అగ్రో ప్రొడక్ట్స్ ఎండీ మచీంద్ర శాంతారాం లంకే ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఈ కేసుపై రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని, దీనివల్ల నిష్పక్షపాత విచారణకు ప్రతికూల వాతావరణం ఏర్పడుతోందని పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదించారు. పిటిషనర్ తరపు వాదనలపై స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్.. ఈ కేసుపై రాజకీయ నేతలు బహిరంగంగా వ్యాఖ్యానించకుండా గతంలోనే తగిన ఆదేశాలు ఇచ్చామని గుర్తుచేశారు. కోర్టు ఆదేశాల తర్వాత కూడా నేతలు వ్యాఖ్యలు కొనసాగించారా? అని పిటిషనర్ తరపు న్యాయవాదిని ప్రశ్నించారు. విచారణ నిష్పక్షపాతంగా సాగేందుకు అవసరమైన చర్యలు ఇప్పటికే తీసుకున్నామని, భవిష్యత్తులో ఏదైనా సమస్య తలెత్తితే తిరిగి సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని స్పష్టం చేశారు. కేసు బదిలీకి సరైన కారణాలు లేవని పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసు విచారణ ఆంధ్రప్రదేశ్‌లోనే కొనసాగనుంది.

ఏపీ ప్రభుత్వ ఉద్యోగార్థులకు ఊరట

దరఖాస్తు సమయంలో
మైగ్రేషన్ సర్టిఫికెట్ అవసరం లేదు

సర్టిఫికెట్ల పరిశీలన
సమయంలో సమర్పణ తప్పనిసరి

తెలంగాణ నుంచి ఏపీకి వలస
వచ్చిన అభ్యర్థులకు వెసులుబాటు



విజయవాడ, నవంబర్ 5: ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే తెలంగాణ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. ఇకపై ఉద్యోగ దరఖాస్తు సమయంలో మైగ్రేషన్ సర్టిఫికెట్ సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. అయితే సర్టిఫికెట్ల పరిశీలన సమయంలో మాత్రం నిర్దేశిత గడువులోగా తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వలస వచ్చినట్లు ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలని నిబంధన విధించింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. డీఎస్సీ, ఏపీపీఎస్సీ, పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు, మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు, పాఠశాల విద్యాశాఖకు ఆదేశాలు పంపించింది. దరఖాస్తు సమయంలో మైగ్రేషన్ సర్టిఫికెట్ లేకపోయినా అభ్యర్థుల దరఖాస్తులను స్వీకరించాలని సూచించింది. రాష్ట్ర విభజన అనంతరం 2024 జూన్ 1వ తేదీ నాటికి లేదా అంతకంటే ముందే తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వలస వచ్చిన అభ్యర్థులకు ఈ వెసులుబాటు వర్తించనుంది. అయితే తాము నిర్దేశిత గడువులోగా ఏపీకి వలస వచ్చినట్లు సర్టిఫికెట్ల పరిశీలన సమయంలో సంబంధిత ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలి. గతంలో దరఖాస్తు దశలోనే మైగ్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరి చేయడంతో తెలంగాణ నుంచి వచ్చిన అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజా ఉత్తర్వులతో ఆ సమస్యకు పరిష్కారం లభించనుంది. మరోవైపు స్థానికత ధ్రువీకరణ పత్రాలను కొత్త జిల్లాల ప్రాతిపదికన జారీ చేసే అంశంపై మార్గదర్శకాలు రావాల్సి ఉంది. కొత్త జిల్లాల ప్రకారం స్థానికతను ఎలా నిర్ధారించాలనే అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సి ఉంది. జాతీయ ప్రవేశ పరీక్షల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఇదిలా ఉండగా, నీట్, జేఈఈ మెయిన్, సీయూఈటీ, యూజీసీ నెట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ, అర్హత పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రతను పెంచేందుకు ఏపీ ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. జిల్లా స్థాయి సమన్వయ కమిటీలను పునర్నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో కమిటీల్లో పనిచేసిన అధికారులు బదిలీ కావడం, పదవీ విరమణ చేయడంతో కొత్తగా కమిటీలను ఏర్పాటు చేసింది. జిల్లా కలెక్టర్ ఈ కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. గతంలో పరీక్షలు నిర్వహించిన కేంద్రాల పనితీరు, వాటి యాజమాన్యాల వివరాలను కమిటీ పరిశీలిస్తుంది. ప్రభుత్వ, ప్రభుత్వ సహకారంతో నడిచే విద్యాసంస్థల్లో పరీక్ష కేంద్రాల ఎంపికకు ప్రాధాన్యం ఇవ్వనుంది. జిల్లా కలెక్టర్, ఎస్పీ సంయుక్తంగా పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తారు. ప్రశ్నాపత్రాల తరలింపు, పరీక్ష అనంతరం ఓఎంఆర్, సమాధాన పత్రాల భద్రత, రవాణాకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పోలీసు బందోబస్తుతో పటిష్ట చర్యలు చేపట్టనున్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు

శుక్రవారం, నవంబరు 6, 2026

38 బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలకు రూ.88.50 కోట్లు

నిధుల మంజూరుకు జీవోలు జారీ..
కుల సంఘాల ప్రతినిధులకు అందజేసిన మంత్రి పొన్నం
ఏడాదిలోగా నిర్మాణాలు పూర్తి చేయాలి..
కార్తీక మాసంలోనే శంకుస్థాపనలు చేసుకోవాలి





హైదరాబాద్, నవంబర్ 5: రాష్ట్రంలోని బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మొత్తం 38 బీసీ కుల సంఘాలకు చెందిన భవనాల నిర్మాణాల కోసం రూ.88.50 కోట్ల నిధులు విడుదల చేస్తూ జీవోలు జారీ చేసింది. గురువారం మినిస్టర్ క్వార్టర్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయా కుల సంఘాల ప్రతినిధులకు జీవో పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు భవన నిర్మాణాలను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. గతంలో స్థలాలు కేటాయించినప్పటికీ పరిపాలనా, సాంకేతిక సమస్యలతో నిర్మాణాలు ప్రారంభం కాలేదని, హెచ్ఎండీఏ సహకారంతో సమస్యలను పరిష్కరించి నిర్మాణాలకు అనుకూలంగా స్థలాలను సిద్ధం చేశామని చెప్పారు. కుల సంఘాలు కార్తీక మాసంలోనే శంకుస్థాపనలు చేసుకుని పనులు ప్రారంభించాలని, ఏడాదిలోగా నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణాలకు అవసరమైన అనుమతులను ఇంజనీరింగ్ శాఖ, హెచ్ఎండీఏ సమన్వయంతో సింగిల్ విండో విధానంలో మంజూరు చేస్తామని తెలిపారు. ప్రతి నెలా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనుల పురోగతిని సమీక్షిస్తామని వెల్లడించారు. భవనాల నిర్మాణంలో జాప్యం జరిగితే సంబంధిత సంఘాల ప్రతినిధులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

బీసీల భూములను వెనక్కి తీసుకోం

బీసీ కుల సంఘాలకు కేటాయించిన భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందంటూ జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని పొన్నం ప్రభాకర్ కోరారు. ఆ భూములు బలహీన వర్గాల ఆస్తులని, వాటి పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. భవనాలను కేవలం సమావేశాలకే పరిమితం చేయకుండా బీసీ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, వసతి, గ్రంథాలయాలు, సామాజిక కార్యక్రమాలకు ఉపయోగించుకోవాలని సూచించారు. కుల సంఘాల్లో ఐక్యతతో నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు మాట్లాడుతూ బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. అన్ని కుల సంఘాలు సమష్టిగా కృషి చేసి భవనాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లో బీసీ వర్గాలందరూ కలిసి కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ప్రత్యేకంగా బీసీ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ బీసీ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. 40 బీసీ కుల సంఘాలు, 36 సంచార జాతుల కులాలకు కలిపి 76 కులాల భవనాలకు బడ్జెట్ మంజూరు జీవోలు అందించారని తెలిపారు. హైదరాబాద్‌లో చదువుకునే బీసీ విద్యార్థులకు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ఈ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అన్ని బీసీ కులాల కోసం ఐదు ఎకరాల స్థలంలో సమగ్ర బీసీ భవన్ నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంబర్‌పేట ఛే నంబర్ చౌరస్తా సమీపంలో, ఉస్మానియా యూనివర్సిటీకి దగ్గరలో ఉన్న స్థలాన్ని బీసీ భవన్ కోసం పరిశీలించాలని వి.హనుమంతరావు సూచించారు. అక్కడ గ్రంథాలయంతో పాటు రవీంద్రభారతి తరహాలో ఆడిటోరియం నిర్మిస్తే విద్యార్థులకు, బలహీన వర్గాలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కర్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయ దేవి, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, నూతి శ్రీకాంత్ గౌడ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, బీసీ సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

నెల రోజుల్లోగా విచారణ చేపట్టాలి..
లేదంటే క్షేత్రస్థాయిలో ఆందోళన: కల్వకుంట్ల కవిత
500 నుంచి 700 అక్రమ భవనాలు
ఉన్నాయంటూ ఆరోపణలు.. అధికారుల తీరుపై ప్రశ్నలు



హైదరాబాద్: మాదాపూర్ అయ్యప్ప సొసైటీ పరిధిలోని ఖానామెట్‌లో భవన నిర్మాణాల అనుమతులు, భూముల వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టి నెల రోజుల్లోగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే తాము క్షేత్రస్థాయిలో పర్యటించి ఆందోళన చేపడతామని తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆమె.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతంలో 500 నుంచి 700 వరకు అక్రమ భవనాలు నిర్మించారని ఆరోపించారు. మరో 80 భవనాలు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయని పేర్కొన్నారు. నోటరీ ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, పది అంతస్తుల వరకు అనుమతులు ఇస్తున్నారని ఆమె ఆరోపించారు. భవనాల మధ్య తగినంత ఖాళీ స్థలం లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని, వాటిలో కళాశాలలు, పీజీ హాస్టళ్లు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో అగ్నిప్రమాదాలు సంభవిస్తే ప్రాణ, ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయ్యప్ప సొసైటీలో 150 ఎకరాల భూమితో గురుకుల ట్రస్ట్ ఏర్పాటు చేసిన విషయాన్ని కవిత ప్రస్తావించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో కేటాయించిన ఈ భూముల పరిరక్షణ కోసం గతంలో ట్రస్ట్ చైర్మన్ విఠల్ రావు ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఖానామెట్‌లోని సర్వే నంబర్లు 11/18 నుంచి 44 వరకు నిర్మాణాలు జరుగుతున్నాయని, సర్వే నంబర్ 12లో 12 అంతస్తుల భవనాలు కూడా నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాంతంలో భూగర్భ జలాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలపై హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని పేర్కొన్న కవిత, వాటి అమలుపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యుల ప్రమేయంతోనే అక్రమ నిర్మాణాలు, అనుమతుల వ్యవహారాలు సాగుతున్నాయని ఆమె ఆరోపించారు. ఈ అంశంపై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ స్పందించాలని, నిర్మాణాలపై తనిఖీలు నిర్వహించి నిబంధనల ఉల్లంఘనలను గుర్తించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో రహదారులు, బస్తీ దవాఖానాలు, తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కవిత సూచించారు. భూములు, భవన నిర్మాణ అనుమతులు, టీడీఆర్ వ్యవహారాలపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. అక్రమ నిర్మాణాలపై వార్తలు సేకరించేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులను భవన యజమానులు బెదిరిస్తున్నారని కూడా ఆమె ఆరోపించారు. ఈ వ్యవహారంపై రాజకీయ పార్టీలు స్పందించాలని, సంబంధిత అధికారులు వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు.

ఏపీలో పరిషత్ ఎన్నికలు ముగింపు.. 65 శాతానికి పైగా పోలింగ్!

వర్షాన్ని లెక్కచేయకుండా ఓటు వేసిన గ్రామీణ ఓటర్లు
పలుచోట్ల కూటమి, వైసీపీ వర్గాల మధ్య ఘర్షణలు
నవంబర్ 7న ఓట్ల లెక్కింపు



విజయవాడ, నవంబర్ 5: ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది. పోలింగ్ సమయం ముగిసే నాటికి క్యూలైన్లలో ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 582 జడ్పీటీసీ, 7,767 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం రాష్ట్రంలో సుమారు 65 నుంచి 68 శాతం పోలింగ్ నమోదైనట్లు అంచనా. ఉదయం పలు జిల్లాల్లో వర్షాలు కురవడంతో పోలింగ్ మందకొడిగా సాగింది. ఉదయం 11 గంటల వరకు 21.12 శాతం నమోదైన పోలింగ్, మధ్యాహ్నం తర్వాత వర్షాలు తగ్గడంతో వేగం పుంజుకుంది. మార్కాపురం, తిరుపతి, బాపట్ల, ఉమ్మడి గుంటూరు, పల్నాడు ప్రాంతాల్లో ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చినట్లు సమాచారం. వర్ష ప్రభావిత, కొండ ప్రాంతాల్లో మాత్రం పోలింగ్ కొంత మందకొడిగా సాగినట్లు తెలుస్తోంది. మరోవైపు పలు ప్రాంతాల్లో రాజకీయ వర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పల్నాడు, అనంతపురం, చంద్రగిరి, ఎన్టీఆర్ జిల్లాల పరిధిలోని కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద రిగ్గింగ్, దొంగ ఓట్ల ఆరోపణలతో ఎన్డీయే కూటమి, వైఎస్సార్‌సీపీ వర్గాలు పరస్పరం వాగ్వాదానికి దిగాయి. కొన్ని చోట్ల రాళ్లు, కర్రలతో దాడులు జరిగినట్లు సమాచారం. పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఘర్షణలు జరిగిన ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం 31,460 కేంద్రాల్లోని బ్యాలెట్ బాక్సులకు అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో అధికారులు సీల్ వేశారు. అనంతరం పోలీసు భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించే ప్రక్రియ చేపట్టారు. పోలింగ్ కేంద్రాల్లో నమోదైన వెబ్‌కాస్టింగ్ దృశ్యాలను ఎన్నికల అధికారులు పరిశీలిస్తున్నారు. అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే సంబంధిత ప్రాంతాల్లో రీపోలింగ్ నిర్వహించే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన పురపాలక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయంతో గ్రామీణ ప్రాంతాల్లోనూ అదే ప్రభావం కొనసాగుతుందా? లేక ఓటర్లు భిన్నమైన తీర్పు ఇస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది. నవంబర్ 7న ఓట్ల లెక్కింపు జరగనుండగా, నవంబర్ 11, 12 తేదీల్లో ఎంపీపీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ల ఎన్నికలు నిర్వహించనున్నారు. దీంతో గ్రామీణ స్థానిక సంస్థల్లో ఎవరి ఆధిపత్యం నిలుస్తుందన్న ఉత్కంఠ నెలకొంది.

పార్లమెంటుకు రండి.. చర్చిద్దాం

రాహుల్ గాంధీకి అమిత్ షా సవాల్
ఎస్ఐఆర్‌పై ప్రత్యేక సమావేశాలకు సిద్ధమని ప్రకటన



కర్నాల్, నవంబర్ 5: ప్రధాని నరేంద్ర మోదీతో చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన సవాల్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. వీధుల్లో కాకుండా పార్లమెంటుకు వచ్చి చర్చించాలని సూచించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. గురువారం హర్యానాలోని కర్నాల్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీతో చర్చించాలనుకుంటే రాహుల్ గాంధీ ఆయనకు లేఖ రాయాలని అమిత్ షా సూచించారు. ఎస్ఐఆర్‌పై చర్చకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామని, పార్లమెంటుకు వచ్చి తన వాదనలు వినిపించాలని సవాల్ విసిరారు. దేశ వ్యతిరేకులు ఎవరు? విదేశీ శక్తులతో సంబంధాలు ఎవరికి ఉన్నాయి? ఆ సంబంధాల స్వరూపం ఏమిటి? అనే అంశాలపై ప్రధాని మోదీతో బహిరంగ చర్చకు సిద్ధమంటూ రాహుల్ గాంధీ నవంబర్ 3న ఎక్స్ వేదికగా సవాల్ చేసిన నేపథ్యంలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్‌ను కాంగ్రెస్ వ్యతిరేకించడాన్ని అమిత్ షా తప్పుబట్టారు. 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికలతో పాటు హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల సమయంలో ఎస్ఐఆర్ జరగలేదని, అయినా కాంగ్రెస్ ఓటమి పాలైందని విమర్శించారు. పార్లమెంటు సమావేశాలు సజావుగా సాగకుండా కాంగ్రెస్ అడ్డుకుంటోందని ఆరోపించారు. బయట సభలు, ఆందోళనలతో గందరగోళం సృష్టించడం మానుకుని పార్లమెంటులో చర్చకు రావాలని సూచించారు. దేశ ప్రజలు రాహుల్ గాంధీని, కాంగ్రెస్ పార్టీని పదేపదే తిరస్కరిస్తున్నారని అమిత్ షా వ్యాఖ్యానించారు. ఢిల్లీలో నిర్వహించిన సభకు దేశవ్యాప్తంగా 10 లక్షల మందిని ఆహ్వానించినట్లు కాంగ్రెస్ చెప్పిందని, అయితే సభా ప్రాంగణం సామర్థ్యం 70 వేల మందేనని, అందులోనూ సగం ఖాళీగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ తన విదేశీ పర్యటనల వివరాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఆ వివరాలు తెలుసుకునే హక్కు దేశ ప్రజలకు ఉందని పేర్కొన్నారు.

'ఆర్ఆర్ ట్యాక్స్' నిజమైతే చర్యలేవి?

మోదీ, అమిత్ షాలకు కేటీఆర్ ప్రశ్న
బీజేపీ, కాంగ్రెస్ మధ్య అంతర్గత అవగాహన ఉందని ఆరోపణ



హైదరాబాద్, నవంబర్ 5: తెలంగాణలో రాజకీయంగా చర్చనీయాంశమైన 'ఆర్ఆర్ ట్యాక్స్' వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి స్పందించారు. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శిస్తున్నారని, ఆరోపణలు నిజమైతే కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తన ఎక్స్ ఖాతాలో ఈ అంశాన్ని ప్రస్తావించిన కేటీఆర్.. హైదరాబాద్‌లో బిల్డర్లు, డెవలపర్లను అడిగితే 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్ల గురించి చెబుతారని పేర్కొన్నారు. చదరపు అడుగుకు రూ.200 చొప్పున వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు నిజం కాదా అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ విషయం చర్చలో ఉన్నప్పుడు కేంద్రంలోని బీజేపీ నేతలకు తెలియదా అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ కలిసి 'ఆర్ఆర్ ట్యాక్స్' పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని మోదీ, అమిత్ షా ఆరోపిస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఆ ఆరోపణల్లో వాస్తవం ఉంటే వసూళ్లను అరికట్టేందుకు కేంద్రం విచారణ ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతిసారీ విమర్శలు చేయడం తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఈ వ్యవహారంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య అంతర్గత అవగాహన ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందువల్లే కేంద్ర ప్రభుత్వం విచారణకు ముందుకు రావడం లేదని వ్యాఖ్యానించారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సభలో అమిత్ షా 'ఆర్ఆర్ ట్యాక్స్' అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించగా, తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ఆ ఆరోపణలను ఖండించింది. దీంతో ఈ వ్యవహారం మూడు ప్రధాన పార్టీల మధ్య రాజకీయ విమర్శలకు కేంద్రంగా మారింది.

మూడు రోజుల పాటు కొడంగల్‌లో సీఎం రేవంత్ పర్యటన

రూ.9,053 కోట్లతో 13 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
50 వేల మంది రైతులతో భారీ బహిరంగ సభ



కొడంగల్, నవంబర్ 5: ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నవంబర్ 7, 8, 9 తేదీల్లో మూడు రోజుల పాటు కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా హకీంపేటలో మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించనున్నారు. మొత్తం రూ.9,053.48 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 13 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, పూర్తయిన రూ.46.08 కోట్ల విలువైన ప్రభుత్వ భవనాలను ప్రారంభించనున్నారు. నవంబర్ 7న ఉదయం 11 గంటలకు హకీంపేటకు చేరుకునే ముఖ్యమంత్రి మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభిస్తారు. రైతు మేళాలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖిలో పాల్గొంటారు. అనంతరం పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు. నవంబర్ 8న స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమై పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తారు. లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ.81 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తారు. హకీంపేటలో నాట్కో సంస్థ సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన పాఠశాల, జూనియర్ కళాశాల భవనాలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారు. బొంరాస్‌పేట, కొడంగల్, దుద్యాల, కోస్గి, దౌల్తాబాద్ ప్రాంతాల్లో పలు పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, సైన్స్ మ్యూజియం, ఆరోగ్య కేంద్రాలు, సమీకృత మండల కార్యాలయ భవనాలను ప్రారంభించనున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా రూ.5,060 కోట్లతో కొత్తవాల్‌గూడ నుంచి నాచారం మీదుగా జాతీయ రహదారి 167చీ వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్డు-2కు శంకుస్థాపన చేయనున్నారు. అలాగే రూ.1,410 కోట్లతో 223 కొత్త, అసంపూర్తి బీటీ రహదారులు, రూ.2,100 కోట్లతో ఎంఎన్‌కేఎల్ఐఎస్ రెండో దశ పనులు చేపట్టనున్నారు. రూ.118.80 కోట్లతో 10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, రూ.123 కోట్లతో కొడంగల్ వ్యవసాయ కళాశాల నిర్మాణం సహా పలు మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. నవంబర్ 9న హకీంపేటలో నిర్వహించే భారీ రైతు బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగిస్తారు. ఈ సభకు రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల, నాగర్‌కర్నూల్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల నుంచి సుమారు 50 వేల మంది రైతులు హాజరయ్యేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

రాజకీయం వ్యాపారం కాదు.. ప్రజాసేవే పరమావధి!

మాజీ ప్రజాప్రతినిధుల పెన్షన్లు రద్దు చేయాలి

ప్రతి నియోజకవర్గంలో 500 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కల్పించాలి

సామాజికవేత్త, ఆల్ ఇండియా కూర్మి క్షత్రియ మహాసభ జాతీయ కన్వీనర్ యర్రం వెంకటరెడ్డి డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 05: రాజకీయం వ్యాపారం కాదని, అది కేవలం ప్రజాసేవకే పరిమితం కావాలని ఆల్ ఇండియా కూర్మి క్షత్రియ మహాసభ జాతీయ కన్వీనర్, ప్రముఖ సామాజికవేత్త యర్రం వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఐదేళ్లు పదవిలో ఉన్న మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు జీవితకాల పెన్షన్లు అందించడం సమంజసం కాదని, వాటిని తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దేశంలో రాజకీయ, విద్యా, వైద్య రంగాల్లో సమూల మార్పులు రావలసిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రతినిధులు తమ ఆస్తులను ఏటా పారదర్శకంగా ఆడిటింగ్ చేయించుకోవాలని, అవినీతికి పాల్పడినా, హామీలు నెరవేర్చకపోయినా వారిని పదవి నుంచి వెనక్కి పిలిచే 'రైట్ టు రీకాల్' చట్టాన్ని తీసుకురావాలని కోరారు.



ప్రధాన ప్రతిపాదనలు & డిమాండ్లు:

ఉచిత వైద్యం & ఆసుపత్రులు: ప్రతి నియోజకవర్గ కేంద్రంలో 500 పడకల అత్యాధునిక ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి. ప్రైవేట్ ఆసుపత్రులను దశలవారీగా ప్రభుత్వ నియంత్రణలోకి తెచ్చి, దేశ పౌరులందరికీ ఉచిత వైద్యం అందించాలి. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్య: ప్రైవేట్ విద్యా సంస్థల వ్యాపారాన్ని అరికట్టి, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య, భోజనం, పుస్తకాలు, డిజిటల్ తరగతులు అందుబాటులోకి తేవాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారికి ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలి.

నాయకులకు బాధ్యత: ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్యం చేయించుకునేలా నిబంధనలు తెచ్చినప్పుడే వ్యవస్థలో జవాబుదారీతనం పెరుగుతుంది.

స్థానిక ఉపాధి & పారిశుద్ధ్యం: గ్రామాల్లోనే నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసి వలసలు అరికట్టాలని, స్వచ్ఛ భారత్ నినాదాన్ని ఆచరణలో చూపేలా ప్రతి నియోజకవర్గంలో పారిశుద్ధ్య విభాగాన్ని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఈ విప్లవాత్మక మార్పుల కోసం పార్లమెంట్ తగిన చట్ట సవరణలు చేయాలని, ఈ అంశాలపై దేశవ్యాప్తంగా పౌరులంతా చైతన్యవంతమై చర్చించాలని ఆయన పిలుపునిచ్చారు.



పోక్సో, అత్యాచార కేసుల సత్వర పరిష్కారానికి సమన్వయం

వైద్యాధికారులతో సీపీ సజ్జనార్ సమావేశం

మెడికల్, ఫోరెన్సిక్ నివేదికలు త్వరగా అందించాలని సూచన

హైదరాబాద్: పోక్సో, అత్యాచార కేసుల విచారణలో జాప్యాన్ని నివారించి బాధితులకు త్వరగా న్యాయం అందించేందుకు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ వైద్యాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. డీసీపీ (ఉమెన్ సేఫ్టీ) డాక్టర్ లావణ్యతో పాటు గాంధీ ఆసుపత్రి వైద్యాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసుల దర్యాప్తు, వైద్య పరీక్షలు, ఫోరెన్సిక్ నివేదికలు, న్యాయ ప్రక్రియలో ఎదురవుతున్న జాప్యాన్ని తగ్గించడంపై చర్చించారు. పోలీసులు, వైద్యులు, ప్రాసిక్యూషన్ విభాగాల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. మెడికల్, ఫోరెన్సిక్ నివేదికలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోక్సో, అత్యాచార కేసుల్లో బాధిత మహిళలు, చిన్నారులకు సత్వర వైద్య సహాయం అందించడంతో పాటు అవసరమైన కౌన్సెలింగ్ కల్పించాలని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సమావేశంలో స్పష్టం చేశారు. గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, ఆర్ఎంవోలు డాక్టర్ సుధార్ సింగ్, డాక్టర్ రజని, గైనకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్వేత పాల్గొన్నారు.



ఫాక్స్ సాగర్ సుందరీకరణ పనులతో ఉమా మహేశ్వర కాలనీకి వచ్చే ఇబ్బంది ఏమి లేదు..

- ఉమా మహేశ్వర కాలనీ వాసులకు మేము అండగా ఉంటాం

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్ నవంబర్ 5(వాయిస్ టుడే): సీఎంసీ కాంపల్లి సర్కిల్ పరిధి ఉమామహేశ్వర కాలనీ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాక్స్ సాగర్ సుందరీకరణ పనులలో హైడ్రా చేపడుతున్న చర్యల్లో భాగంగా ఉమా మహేశ్వర కాలనీ పరిస్థితిపై వస్తున్న పుకార్లను కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కాలనీ వాసులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఫాక్స్ సాగర్ సుందరీకరణ పనులతో ఉమా మహేశ్వర కాలనీకి వచ్చే ఇబ్బంది ఏమి లేదని, అనవసరంగా కాలనీ వాసులు భయాందోళనకు గురి కావొద్దన్నారు. ఉమా మహేశ్వర కాలనీ వాసులకు మేము అందుబాటులో ఉండి అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు రియాజుద్దీన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వెట్టర్ల పంపిణీ



ఖమ్మం, నవంబర్ 5 (వాయిస్ టుడే): న్యూ రక్ష సంస్థ ఆధ్వర్యంలో గురువారం పేదలకు భారీ స్థాయిలో పంపిణి చేయటం జరిగింది ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు గరిడేపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చలి వచ్చిందంటే ధనవంతుడికి ఫ్యాషన్, పేదవాడికి మాత్రం ప్రాణ సంకటం అని ఆయన అన్నారు. రోడ్డు మీద పడుకునే వాడికి, పూరి గుడిసెలో ఉండే వాడికి, తెల్లవారుజామున పనికి వెళ్ళే కూలీకి చలి అంటే వణుకు కాదు, బతుకుదెరువు పోరాటం అని అయన పేర్కొన్నారు. అందుకే ఈ వింటర్ సీజన్ లో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ, 50 వేలు విలువ కలిగిన చలి కోట్లు / స్వెటర్లు పేదలకు ఖమ్మం టౌన్ లో పంపిణీ చేశారు.దేశంలో కోట్ల మంది పేదరికంలో ఉన్నారు అని అయన తెలిపారు. 100 కోట్ల మందికి రేషన్ కార్డులు ఇస్తామని చెప్పడం అంటేనే దేశం ఎంత వెనుకబడి ఉందో అర్థమవుతుంది ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రేషన్ కార్డు లు పెరగడం అభివృద్ధి కాదు. రేషన్ కార్డు తగ్గడం అభివృద్ధి. పేదవాడు రేషన్ కోసం క్యూలో నిలబడకుండా, తన కష్టంతో తినగలిగే రోజు రావాలి.ఆ విధంగా ప్రభుత్వం లు కృషి చేయాలి అని అయన పిలుపునిచ్చారు. పేదలకు అండదండగా ప్రభుత్వం, ధనవంతులు, స్వచ్ఛంద సంస్థ లు ఉండాలి"అని అయన కోరారు. చలికి వణుకుతున్న పేదవాడిని చూసి కళ్ళు మూసుకుంటే అది మానవత్వం కాదు అని ఆయన అన్నారు. పేదలకు అండదండగా ప్రభుత్వం ఉండాలి. ధనవంతులు ఉండాలి. ఉన్న వాళ్ళు పేదవాడికి చేయూత ఇవ్వాలి అయన అన్నారు.. ఒక స్వెటర్ ఇస్తే పేదరికం పోదు. కానీ ఒక చలి నుంచి మనిషి ని కాపాడుతుంది. ఒక తల్లి చలికి వణకకుండా ఉంటుంది. ఒక పిల్లాడు బడికి వెళ్తాడు."అని అయన ఆశభావం వ్యక్తం చేశారు. ప్రజలు కోరుకుంటున్నది ఇదే"అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు కోరుకుంటున్నది పెద్ద పెద్ద సాధ్యం కానీ హామీలు కాదు అన్నారు. తినడానికి తిండి. ఉండడానికి ఇల్లు.కట్టుకోవడానికి బట్ట.విద్య, వైద్యం, ఉపాధి. సామాజిక న్యాయం, భూమి పంపిణీ. ఇవి సమాజం అభివృద్ధి కి బాటలు వేస్తాయిన్నారు. ఇవి ఇస్తే చాలు. పేదవాడు అడుక్కోవడానికి పుట్టలేదు. అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు."అని ఆయన పేర్కొన్నారు.



దివంగత నేత కేఎం. పాండు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్ నవంబర్ 5(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ రాజకీయ పితామహుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ స్వర్గీయ కేఎం.పాండు 8వ వర్ధంతిని పురస్కరించుకొని చింతల్‌లోని కేఎం.పాండు మార్గ్ వద్ద నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో ఆయన తనయుడు, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ కేఎం.పాండు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి స్వర్గీయ కేఎం.పాండు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుచూపుతో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. అక్షరాస్యతతోనే పేద ప్రజల జీవితాల్లో నిజమైన వెలుగులు నిండుతాయని బలంగా విశ్వసించి, విద్యకు విశేష ప్రాధాన్యతనిస్తూ ఎన్నో కుటుంబాల జీవితాల్లో మార్పునకు కృషి చేసిన మహానేత అని కొనియాడారు. రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసుకున్న కేఎం.పాండు , ఎంతోమందికి రాజకీయంగా అవకాశాలు కల్పిస్తూ, ప్రజాసేవకు మార్గదర్శకంగా నిలిచారని అన్నారు. ఆయన ప్రజాసేవా స్ఫూర్తిని, ఆశయాలను కొనసాగిస్తూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ పార్టీల నాయకులు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొని స్వర్గీయ కేఎం.పాండు ఘనంగా నివాళులర్పించారు.



ప్రభుత్వ ఉద్యోగులకు ఉపయోగకరంగా ఆఫీస్ కరస్పాండెన్స్ పుస్తకం

పుస్తకాన్ని ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

నాచారం (వాయిస్ టుడే): ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించే ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి ఉద్యోగుల వరకు 'ఏ కాంప్రహెన్సివ్ బుక్ ఆన్ ఆఫీస్ కరస్పాండెన్స్' పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అన్నారు. తార్నాకలోని తన నివాసంలో గురువారం రచయిత అబ్బూరి వెంకటరమణ రచించిన ఈ పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు నుంచి ఆంగ్లంలోకి అనువాదం చేసే సమయంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఈ పుస్తకం అధిగమించేందుకు దోహదపడుతుందన్నారు. గతంలో న్యాయవాదులకు ఉపయోగపడే పుస్తకాన్ని రచించిన అబ్బూరి వెంకటరమణ, ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చేలా ఆఫీస్ కరస్పాండెన్స్‌పై సమగ్ర పుస్తకాన్ని రూపొందించడం అభినందనీయమని ప్రశంసించారు. కార్యక్రమంలో ఏవీఆర్‌కే కాంత్, రాధాకృష్ణ, రామ్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

అజయ్--భావనలకు ఎంపీ వద్దిరాజు, మాజీ ఎంపీ కవిత ఆశీస్సులు



మహబూబాబాద్, నవంబర్ 5: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ లోక్‌సభ సభ్యురాలు మాలోతు కవిత తదితర ప్రముఖులు నూతన వధూవరులు పబ్బతి అజయ్‌కుమార్ గౌడ్--భావనలను ఆశీర్వదించారు. మాజీ ఎంపీ కవిత పీఏ అజయ్ వివాహ రిసెప్షన్ గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో ఎంపీ రవిచంద్ర, కవిత, హరిత, నాయకులు రావుల రవిచంద్రారెడ్డి, పరకాల శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్ పాషా, వేం రాంచంద్రారెడ్డి, ముత్యం వెంకన్న, నవీన్‌రావు, వద్దిరాజు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని అక్షింతలు వేసి వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ రవిచంద్ర సోదరుడు వెంకటేశ్వర్లు కుమారుడు వద్దిరాజు అఖిల్ కూడా నూతన దంపతులకు శుభాకాంక్షలు అందజేశారు.

ఖమ్మంలో ఆస్పత్రి ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు



ఖమ్మం (వాయిస్ టుడే): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర గురువారం ఉదయం ఖమ్మంలోని నెహ్రూ నగర్‌లో శరత్ ఆర్థో అండ్ స్పైన్ కేర్ ఆస్పత్రి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ ఎం. శరత్ ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ రవిచంద్ర రిబ్బన్ కట్ చేసి ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శరత్, ఆయన కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆస్పత్రి ద్వారా రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

పైప్‌లైన్ రోడ్డులో స్టీల్ బ్రిడ్జి పనులపై కమిషనర్ సృజన ఐఏఎస్ క్షేత్రస్థాయి పరిశీలన

త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం



కుత్బుల్లాపూర్ నవంబర్ 5(వాయిస్ టుడే): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి డ్ర్ . జి. సృజన ఐఏఎస్ , కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఐఏఎస్‌తో కలిసి కీలకమైన పౌర మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులను సమీక్షించడానికి జీడిమెట్ల సర్కిల్-55 లో గురువారం ఉదయం క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా పైప్ లైన్ రోడ్ సుబాష్ నగర్ లో నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జ్ పనులను పర్వేక్షించడం జరిగినది. స్టీల్ బ్రిడ్జ్ పనులను క్షేత్రస్థాయి లో సంబందిచ్చిన ఇంజనీరింగ్ అదికారులను మరియు కాంట్రాక్తోర్ ను స్టీట్ బ్రిడ్జ్ పనుల యొక్క పురోగతిని అడిగి తెలుసుకోవడం జరిగినది. ఈ వారం లో టౌన్ ప్లానింగ్ అధికారులు స్టీల్ బ్రిడ్జ్ ముందు ఉన్న బిల్డింగ్ లను, ఫూట్ పాత్ లను క్లియర్ చేసి ఇంజనీరింగ్ వారికి అప్పగించాలని కమిషనర్ మేడమ్ ఆదేశించడం జరిగినది. వీలైనంత త్వరగా స్టీల్ బ్రిడ్జ్ పనులను పూర్తి చేయాలని సంబందిత గుత్తేదారుని ఆదేశించడం జగిరినది.ఈ కార్యక్రమం లో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పాటు జీడిమెట్ల సర్కల్-55, డిప్యూటీ కమిషనర్ (డీసీ) డి శంకర్ సింగ్ , కొంపల్లి సర్కల్-56, డిప్యూటీ కమిషనర్ (డీసీ) కుమారి. లావణ్య , సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ ఈ) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ ఈ) , ఏసీపీ సురేందర్ రెడ్డి , మహేందర్, యూ బి డి మేనేజర్ , దుర్గా ప్రసాద్, డే ఈ ఈ , డే ఈ ఈ , శివ ప్రకాష్ డే .ఈ ఈ (ఎస్ డబల్యు ఎం) , కుమారి సాయి నికితాసేన్, ఏ ఈ ఈ (ఎస్ డబల్యు ఎం) మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

VOICE OF PRAJALU
వాయిస్ ప్రజల గొంతుక - నిజం కోసం.. ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
శుక్రవారం 6 నవంబరు 2026

ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు పెళ్లి ఆహ్వానం



ఖమ్మం: ఖమ్మం గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ తాండ్ర వెంకటప్పారావు, తొట్టెంపూడి వీరభద్రరావు గురువారం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కుటుంబంలో జరగనున్న వివాహ వేడుకకు హాజరు కావాలని కోరుతూ శుభలేఖలను అందజేసి ఆహ్వానించారు. తొట్టెంపూడి వీరభద్రరావు--హరిత దంపతుల ఏకైక కుమార్తె రచన వివాహం, తాండ్ర వెంకటప్పారావు--పద్మ దంపతుల చిన్న కుమారుడు అరుణ్‌తో ఈ నెల 22వ తేదీ ఆదివారం రాత్రి 8:48 గంటలకు జరగనుంది. ఖమ్మంలోని ఈనాడు కార్యాలయ సమీపంలో ఉన్న ఎస్.ఆర్. గార్డెన్స్ ఫంక్షన్ హాలులో నిర్వహించనున్న ఈ వివాహ వేడుకకు హాజరు కావాలని వెంకటప్పారావు, వీరభద్రరావు ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కోరారు.



ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు పెళ్లి ఆహ్వానం

ఖమ్మం: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను గురువారం ఖమ్మంలో కొండ శ్రీధర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమార్తె వివాహానికి హాజరు కావాలని కోరుతూ శుభలేఖను అందజేసి ఆహ్వానించారు. కొండ శ్రీధర్ రావు--కృష్ణవేణి దంపతుల కుమార్తె డాక్టర్ అన్విత వివాహం, నెల్లూరు సుంకు హజరతయ్య--భాగ్యలక్ష్మి దంపతుల ఏకైక కుమారుడు డాక్టర్ సాయి మిథున్ హర్షతో ఈ నెల 22వ తేదీ ఆదివారం రాత్రి 8:54 గంటలకు జరగనుంది. ఖమ్మంలోని బైపాస్ రఘునాథపాలెం రోడ్డులో ఉన్న జీఎస్ఎల్ కన్వెన్షన్ హాలులో నిర్వహించనున్న ఈ వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కొండ శ్రీధర్ రావు కోరారు.



నిజాయితీని చాటుకున్న కండక్టర్ డిఎన్ రావు
శాలువాతో సత్కరించిన డిఎం ప్రసన్న లక్ష్మి

తొర్రూరు, నవంబర్ 5 వాయిస్ టుడే : తొర్రూరు ఆర్టీసీ డిపోలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న డిఎన్ రావు ఒక ప్రయాణికురాలు తన బస్సులో మోత్కూర్ లో బస్సు ఎక్కి భువనగిరిలో దిగిన క్రమంలో తన వెంట తెచ్చుకున్న బ్యాగును బస్సులు మర్చిపోవడం జరిగింది. ఆ బ్యాగ్ ను గమనించిన కండక్టర్ బస్సులో ప్రయాణికులను వివరాల గురించి అడగగా ఎవరు స్పందించకపోవడంతో బ్యాగును తెరిచి చూడగా అందులో సుమరు నాలుగు లక్షల విలువచేసే బంగారు నక్లెస్ తో పాటు కొంత నగదు ప్రయానికరాలకు సంబంధించిన ఫోన్ నెంబర్ దొరకడంతో ఆ నెంబర్ కి కాల్ చేసి ప్రయాణికులు కి బ్యాగ్ ను అందచేయడం జరిగింది. విషయం తెలుసుకున్న డిపో మేనేజర్ ప్రసున లక్ష్మి కండక్టర్ తన విధుల పట్ల శ్రద్ధతో నిజాయితీ ని చాటుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆమని, ఏ డి సి రమేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉమ్మడి భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి సాధ్యం

తొర్రూరు , నవంబర్ 5 వాయిస్ టుడే : తొర్రూరు రెవిన్యూ డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరునగరి స్వాతి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటుగా, నాణ్యత మరియు కృత్యాధార బోధన జరుగుతున్నందున తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి మనఊరు మనబడి పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటుగా తల్లిదండ్రుల ఉమ్మడి భాగస్వామ్యంతోనే సుసాధ్యమన్నారు. ఈ పాఠశాలకు అనుబంధంగా ఉన్న ప్రీ ప్రైమరీ తరగతిలో కూడా తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన,ప్రథమ , ద్వితీయ శ్రేణి విద్యార్థినీ,విద్యార్థులు మహేష్, ఆర్యవర్ధన్, ప్రణీత్, సంఘమిత్ర,సాత్విక, కార్తీకవర్ష,రవణ్ రాజా, శ్రీహాన్,వర్షిత్,స్నితిక,సాకేత్, మనుశ్రీ, వరుణ్, అక్షర తదితర విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులందజేశారు. ఉత్తమ హాజరు శాతం కనబరిచిన విద్యార్థిని సంఘమిత్ర తండ్రి ఐన మంగళంపల్లి బాలాజీని ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి అధ్యక్షురాలు మంగళపల్లి స్వప్న,ఉపాధ్యాయులు సునిత,సంధ్యారాణి, ప్రవీణ్ కుమార్,శిరీష, యమున,ప్రీ ప్రైమరీ పాఠశాల ఇన్చార్జ్ ఝాన్సీ,ఆయా శ్వేత, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



నరకాసుర వధ ఉత్సవ పత్రాల ఆవిష్కరణ

వరంగల్ (వాయిస్ టుడే) నవంబర్ 05: రంగశాయిపేటలో నిర్వహించనున్న శ్రీ నరకాసుర వధ ఉత్సవాల సందర్భంగా ఉత్సవానికి సంబంధించిన కరపత్రాలను బుధవారం మహంకాళి దేవాలయ ప్రాంగణంలో కరపత్రాల ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నరకాసుర వధ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు శెంకేషి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ చెడుపై మంచి విజయానికి సంకేతం అనీ, గురువారం నరక చతుర్దశి సందర్భంగా జరిగే నరకాసుర వద కార్యక్రమన్ని సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తామని రంగసాయిపేట లో ఉన్న మేధావులు పెద్దలు మహిళలు అన్ని వర్గాలకు సంబంధించిన ప్రజలు కుల సంఘాలు హాజరయ్యి నరకాసుర వద కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా నరకాసుర వధ ఉత్సవం యొక్క విశిష్టతను, పండుగ ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పూసల కిరణ్ గారు, ప్రధాన కార్యదర్శి మండల హరీష్ కుమార్, కోశాధికారి కెంచ నరేష్, ఉపాధ్యక్షులు బక్కి వంశీ, కన్నబోయిన కుమార్ యాదవ్ ముఖ్య సలహాదారులు శంకేసి రాజేష్, దామెరకొండ సదానందం, కత్తి ఎల్లా గౌడ్ , శంకేషి సుధాకర్, శంకేషి గణేష్, కార్యనిర్వహర్ కార్యదర్శులు బజ్జురు విష్ణు, బుచ్చిబాబు రావుల చిన్ని పాలకుర్తి సుమన్ కార్యదర్శులు రావుల రాజు మాడిశెట్టి సతీష్, చిగిరి పూర్ణచందర్ మండల శివరాం, రాగి శ్రీకాంత్, బొల్లికొండ వినయ్ మరియు , స్థానిక పెద్దలు, యువకులు మరియు భక్తులు హాజరయ్యారు.

దేశ సరిహద్దుల్లో 25 ఏళ్లు సేవలందించిన
బిఎస్ఎఫ్ జవాన్ వంగరి రాజేష్‌కు ఘనసన్మానం



వరంగల్ (వాయిస్ టుడే) నవంబర్ 05: దేశ సరిహద్దుల్లో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ జవాన్‌గా గత 25 సంవత్సరాలుగా విశేష సేవలందిస్తూ, దేశ రక్షణలో కీలక పాత్ర పోషించిన కాశిబుగ్గ నివాసి శ వంగరి రాజేష్ ను గురువారం ఘనంగా సన్మానించారు. దేశ భద్రత కోసం తన జీవితంలోని పాతికేళ్లను అంకితం చేసిన రాజేష్ అద్వితీయ దేశభక్తిని, సేవలను గుర్తిస్తూ బీజేపీ ఎండోమెంట్ ధార్మిక సెల్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. వరంగల్ నగరంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ఈ సదస్సులో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై, జవాన్ వంగరి రాజేష్ నీ శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ, ప్రాణాలకు తెగించి దేశ సరిహద్దుల్లో పహారా కాస్తూ, మనందరికీ రక్షణ కల్పిస్తున్న సైనికులను గౌరవించడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని కొనియాడారు. రాజేష్ లాంటి జవాన్ల త్యాగాలు, నిరంతర సేవలు నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. దేశం కోసం సేవలందించి తిరిగొచ్చిన జవాన్‌ను గౌరవించుకోవడం తమ కమిటీకి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ధార్మిక జిల్లా కన్వీనర్ మడిపల్లి నాగరాజు గౌడ్, హనుమంతు శర్మ, డాక్టర్ కొంతం కృష్ణ, భారతీయ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శివరామకృష్ణ గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రోగొల్ల భరత్ వీర్ తదితరులు పాల్గొన్నారు.



మానవసేవయే మాధవసేవ..
టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్

వరంగల్ (వాయిస్ టుడే) నవంబర్ 05 : శివనగర్ భగవాన్ సత్యసాయి మండలి, ఆధ్వర్యంలో సత్యసాయి బాబా 101 వ జన్మదిన వేడుకలను వల్లంపట్ల నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా టీ పి సి సి కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ శామంతుల శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేసి ప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భంగా శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ, సేవ ప్రేమ దయ అనే సద్గుణాలతో మానవాళి సేవ చేయాలని భగవాన్ శ్రీ సత్య సాయి బాబా అన్న మాటలను ప్రతి ఒక్కరు పాటించాలని మానవసేవయే మాధవసేవ అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన సత్యసాయి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వల్లంపట్ల నాగేశ్వరరావు ప్రమీల దంపతులు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు తోట సంపత్ కుమార్, వరలక్ష్మి,ఉషశ్రీ,రాధిక, విజయ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల
ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలి


వరంగల్ (వాయిస్ టుడే): సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని బయాలజిస్ట్ రజిని అన్నారు. అర్బన్ మలేరియా సిబ్బంది తో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా దేశాయిపేట్ విశ్వశ్రీ రెసిడెన్సీ అపార్టుమెంటులో బుధవారం గ్యాంగ్ వర్కు చేయడం జరిగింది అపార్ట్మెంట్ లో వున్నవారందరూ సిజినల్ వ్యాధుల పట్ల అందరూ జాగర్తగా ఉండాలని యాంటీ లార్ యాక్టివిస్ నీరు నిల్వ లేకుండా తగు జాగ్రతలు తీసుకోవాల నీ అపార్ట్మెంట్ వాసులకు తగు జాగ్రత్తలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ చుట్టూ ఉన్న చెట్లకు దోమలమందు పిచికారి చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో అపార్ట్మెంట్ వాసులు రాచర్ల కుమారస్వామి జడల రాము అలాగే బయాలజిస్ట్ రజిని హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ హెల్త్ అసిస్టెంట్ నరేష్, కిరణ్, గౌతమ్ కుమార్, పవన్, మహేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.



ప్రవలిక....

తూరుపు వాకిటనే ..అకస్మాత్తుగా అస్తమించిన ఉదయ కళిక.।
రెండు పదుల్లో నే.... నిండు నూరేళ్ల మృత్యువాకిట...।।
మనదనుకున్న మన శకటమే మృత్యు శకలం.,।
కలలన్నీ రథచక్రాల క్రింద కకావికలం..।।
మధ్య తరగతి బతుకులు మనవి..।
చిల్లర లేకపోయినా చిరిగే చిత్తుకాగితాలు మనవి..।
గాయాలు మనవి- సంగ్రామాలు మనవి...।।
చెవులుండీ వినలేని బధిరులు
కనులుండీ కనలేని అంధులు
అధికారాహంకారులకు ఇదే మనవి..।
జీతం కోసం ఇల్లు దాటితే...
నిండు జీవితమే బలి।
రక్షణ కల్పించలేని కంచే బతుకు ఛిద్రం చేసిన ఉలి..।।
ఇది ఏ అనాగరిక వ్యవస్థ..?
ఇది ఏ మానసిక దురవస్థ..?
దీపం ఆరిపోయినా..
ఇల్లు చీకటి కాకూడదని
ఆడ సూరీడై వెలిగితివి..।
కోపం రాకపోయినా..
అకారణ ద్వేషవిద్వేషవిషాగ్నికి శలభమై రాలితివి।
ప్రవలిక---- జీవితంలో ఉన్నతంగా ఎదిగి
పైకి ఎగబాకాలనుకున్న తీగవి।।
ఊహించలేదు అదే మెడ చుట్టూ బిగుసుకున్న తీగని..।।
అహంకారాల మధ్య సరైన నిర్ణయం
తీసుకోలేని అధికారగణానిదా..?
డోర్ క్లోజర్ల రక్షణ లేని మహాలక్ష్మీ ..
తప్పు ప్రయాణానిదా.? ప్రచారానిదా.?
ఉద్యోగానిదా..? ఉద్వేగానిదా...?
నువ్వు మా సంస్థ మహాలక్ష్మి వి కావా.?
నువ్వు ఓ ఇంటి కంటివెలుగు వి కావా?
కలకంఠి కన్నీరొలికితేనే సిరులుండవన్నారు।
ఇక్కడ ప్రాణాలే పోతుంటే...
లక్ష్మే లేని సిరి...కరువు కి నెలవపదా.?
ఇది ఏం వ్యవస్థ।
సంస్థ కు దురవస్థ..।।

నాకు తెలిసిన నాగరాజు
కూతురు ప్రవళికకి అక్షరాశ్రు నివాళి



డా. గిరిసింహారావ్ ఏవి (ఋషి), ఖమ్మం

పాఠ్యాంశాలు నిత్యం సాధన చేయాలి

ప్రణాళిక ప్రకారం చదవాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

కోనరావుపేట కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ తనిఖీ



రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 05 (వాయిస్ టుడే): విద్యార్థులు అన్ని పాఠ్యాంశాలు నిత్యం సాధన చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.కోనరావుపేట మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమఅగ్రవాల్ గురువారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. కిచెన్ లో మెనూ చార్ట్ పరిశీలించి.. దానికి అనుగుణంగా భోజన పదార్థాలు సిద్ధం చేస్తుండగా తనిఖీ చేశారు. కూరగాయలు,బియ్యం, పప్పుల నాణ్యత పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ప్రతి విద్యార్థి ఒక ప్రణాళిక ప్రకారం అన్ని పాఠ్యాంశాలను చదవడం, రాయడం సాధన చేయాలని పేర్కొన్నారు. దీంతో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. ఏదైనా ఉద్యోగం, స్వయం ఉపాధిలో స్థిరపడాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు కార్యక్రమంలో తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ, జీ సీ డీ ఓ పద్మజ తదితరులు ఉన్నారు.

కాజీపేట్ ఆర్ఎంయూలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

భూ నిర్వాసితులు, స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలి

రైల్వే ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రం అందజేసిన తెలంగాణ రైల్వే జేఏసీ

డిసెంబరులో ఆర్ఎంయూ ప్రారంభోత్సవం.. ఏప్రిల్ 1 నాటికి తొలి కోచ్ ఉత్పత్తి లక్ష్యం



కాజీపేట, నవంబర్ 5 (వాయిస్ టుడే): కాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీలోని రైల్ మాడిఫికేషన్ యూనిట్ (ఆర్ఎంయూ)లో భూ నిర్వాసితులు, స్థానిక నిరుద్యోగ యువతీ యువకులతో పాటు రైల్వేలో అప్రెంటిస్‌షిప్ పూర్తి చేసిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలంగాణ రైల్వే జేఏసీ కమిటీ రైల్వే ఉన్నతాధికారులను కోరింది. ఈ మేరకు గురువారం తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో ఆర్ఎంయూకు సంబంధించిన పీసీఎంఈ, సీఎంఈ అధికారులు ఎం. విజయ్ కుమార్, లచ్చిరాం భూక్యాలను కమిటీ ప్రతినిధులు కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కాజీపేట్ ప్రాంత వెనుకబాటుతనం, స్థానిక నిరుద్యోగుల సమస్యలు, భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన ఆవశ్యకతను వివరించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ.. కాజీపేట్ ఆర్ఎంయూలో ఉద్యోగ నియామకాల అంశం తమ పరిధిలో లేదని, రైల్వే బోర్డు నిర్ణయం మేరకే నియామకాలు జరుగుతాయని తెలిపారు. తమ పరిధిలో సహాయం చేసే అవకాశం వస్తే తప్పకుండా సహకరిస్తామని హామీ ఇచ్చినట్లు జేఏసీ ప్రతినిధులు వెల్లడించారు.

డిసెంబరులో ప్రారంభోత్సవానికి సన్నాహాలు..

కాజీపేట్ ఆర్ఎంయూ పూర్తి స్థాయిలో ప్రారంభానికి సిద్ధమైందని, డిసెంబరులో ప్రారంభోత్సవం నిర్వహించే అవకాశం ఉందని అధికారులు తెలిపినట్లు జేఏసీ పేర్కొంది. ఏప్రిల్ 1వ తేదీ నాటికి తొలి రైలు కోచ్ ఉత్పత్తిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ప్రారంభ దశలో ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కొంతమంది రైల్వే ఉద్యోగులను ఆప్షన్ విధానం ద్వారా తీసుకొని ఉత్పత్తి ప్రారంభిస్తామని, తొలి ఉత్పత్తి అనంతరం రైల్వే బోర్డు ఆదేశాల మేరకు ఉద్యోగ నియామకాలు చేపడతామని అధికారులు తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కొండ్ర నర్సింగరావు, వైస్ చైర్మన్లు పి. రమేష్, కె. సాయిరాజ్, డి. రవీందర్, కో-కన్వీనర్లు టి. ప్రవీణ్ కుమార్, ఎం. రాజయ్య, ఎస్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ విద్యాలయాల్లో సకల సౌకర్యాలు

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి, వసతి గదులు, మౌలిక వసతుల కల్పన

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 05 (వాయిస్ టుడే): ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రజా ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. కోనరావుపేట మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.56 లక్షలతో నూతన వసతి గృహం, టాయిలెట్స్, రూ. 9 లక్షల 50 వేలతో భవిత కేంద్ర నిర్మాణానికి, రూ. 30 లక్షలతో ఐకేపీ గోడౌన్ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై శిలాఫలకాన్ని కాలనీ ఆవిష్కరించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుం దని తెలిపారు. నూతన తరగతి, వసతి గదులు, మౌలిక వసతుల నిర్మాణా నికి నిధులు మంజూరు చేస్తున్నదని వివరించారు. అలాగే అన్ని విద్యాలయా ల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులకు కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచిందని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని, అలాగే తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను నిర్మించనున్నదని అని పేర్కొన్నారు.ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేసిందని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటూ ముందుకు సాగుతుంది స్పష్టం చేశారు. విద్యార్థులు వసతులు సద్వినియోగం చేసు కోవాలని, మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మండల కేంద్రంలో రూ. 30 లక్షలతో ఐకేపీ గోడౌన్ నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం భూమి పూజ చేశారు. గోడౌన్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, ఫ్యాక్స్ చైర్మెన్లు చేపూరి గంగాధర్, బొమ్మేన భాస్కర్ రావు, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, కోనరావుపేట సర్పంచ్ కాశిరామ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు బోయిని దేవరాజు తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ, జీసీడీఓ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులను అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య

తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధికార ప్రతినిధి ఉగ్గే శ్రీనివాస్ పటేల్



హైదరాబాద్,నవంబర్ 05(వాయిస్ టుడే): అర్ధరాత్రి నుంచి తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టులు చేస్తుండటం దుర్మార్గపు చర్య అని,వెంటనే వారిని విడుదల చేయాలని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధికార ప్రతినిధి ఉగ్గే శ్రీనివాస్ పటేల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉగ్గే శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ ఏ నిరసనలు లేవు ఏ పిలుపునివ్వకుండానే అర్ధరాత్రి నుంచి తెలంగాణ ఉద్యమకారులను మహిళలు అని కూడా చూడకుండా రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులను ఇంత దారుణంగా చూడడం సరైంది కాదని తెలంగాణ కోసం అహర్నిశలు కష్టపడి సర్వం కోల్పోయి సాధించుకున్న తెలంగాణలో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన ఉద్యమకారులకు సరైన గుర్తింపు లేక ఉద్యోగాలు లేక నిరాశే మిగిలింది.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు అనేక హామీలను 250 గజాల స్థలాన్ని,ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని పించన్లు, పది లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ లు కూడా ఇస్తామని మాయమాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి మూడు సంవత్సరాలు అయిపోవస్తున్న ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయింది.కేకే కమిటీ కాలయాపనతో ఉద్యమకారులను నిండా ముంచింది.ఏ ప్రభుత్వం ఏర్పడిన ఉద్యమకారులను చిన్నచూపు చూస్తూనే ఉంది. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారులు ఎవరు కూడా నిరుత్సాహ పడకూడదని కచ్చితంగా మీకోసం పోరాటం చేయడానికి తెలంగాణ రక్షణ సేన పార్టీ మీ అందరికీ అండగా ఉంటుంది అని ప్రభుత్వం మెడలు వంచి అయినా సరే హామీలు నెరవేరేలా పోరాడుతామని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధికార ప్రతినిధి ఉగ్గే శ్రీనివాస్ పటేల్ అన్నారు.



మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఆవుల శ్రీనివాస్ పటేల్

కరీంనగర్ రూరల్,నవంబర్ 05 (వాయిస్ టుడే): మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా కొత్తపల్లి మండలం ఎలగందల్ గ్రామానికి చెందిన ఆవుల శ్రీనివాస్ పటేల్ ను నియమిస్తూ తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్ట పురుషోత్తం పటేల్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆవుల శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘ బలోపేతానికి కృషి చేస్తానని తన నియమాకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

ప్రారంభ దశలోనే గుర్తించి కౌన్సెలింగ్, చికిత్స తీసుకోవాలి

మనోవికాస సదస్సులో సైకాలజిస్ట్ పున్నంచందర్



సిరిసిల్ల, నవంబర్ 05 (వాయిస్ టుడే): శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా ప్రతి ఒక్కరూ సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రముఖ సైకాలజిస్ట్ పున్నంచందర్ కనుకుంట్ల సూచించారు. మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే గుర్తించి తగిన కౌన్సెలింగ్, చికిత్స తీసుకోవాలని పిలుపు నిచ్చారు. గురువారం మైండ్ కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్, ప్రభుత్వ సాధారణ వైద్యశాల ఆధ్వర్యంలో తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలోని పద్మశాలి సంఘం భవనం లో మనోవికాస సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సైకాలజిస్ట్ పున్నంచందర్ మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పని ఒత్తిడి, ఆర్థిక సమస్యలు, కుటుంబ కలహాలు, వ్యక్తిగత సమస్యల వల్ల మానసిక ఒత్తిడి ఏర్పడుతుందని తెలిపారు. సమస్యలను మనసులోనే దాచుకోకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులతో పంచు కోవాలని, అవసరమైతే నిపుణుల సలహాతో కౌన్సెలింగ్ తీసుకోవాలని సూచించారు. మద్యపాన వ్యసనం వ్యక్తి ఆరోగ్యంతో పాటు కుటుంబ ఆర్థిక పరిస్థితులు, సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపు తుందని పేర్కొన్నారు. ఒత్తిడిని తగ్గించుకోవడానికి మద్యపానాన్ని ఆశ్రయించడం సరైన పద్ధతి కాదని, వ్యసనానికి గురైన వారు నిపుణుల సహాయం తో చికిత్స పొందాలని సూచించారు.జీవితం లో ఎదురయ్యే సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని, ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని అన్నారు. ఆత్మహత్య ఆలోచనలు కలిగిన వారిని ఒంటరిగా వదిలేయకుండా వారితో మాట్లాడి ధైర్యం చెప్పాలని, వెంటనే నిపుణుల సహాయం అందించాలని కోరారు.

కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వేముల మార్కండేయులు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ త్రిఫ్ట్, నేతన్న భీమా పథకాలలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గడ్డం రచన మధుకర్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు బల్ల లక్ష్మీపతి, కార్యదర్శి మాదాసు సత్యనారాయణ, గౌడ రాజమహేందర్, మాసం రాజేందర్, భోగ రంగయ్య, జెల్ల సదానందం, కొండి సంపత్, చింతకింది శ్రీకాంత్, ఆకేన శ్రీనివాస్, వేముల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్లలో మున్సిపల్ కార్మికుల సమ్మె

పారిశుద్ధ్య పనులకు తీవ్ర అంతరాయం

సిరిసిల్ల, నవంబర్ 5 (వాయిస్ టుడే): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ప్రాతి నిధ్యం వహిస్తున్న సిరిసిల్ల పట్టణం లో మున్సిపల్ కార్మికులు గురువారం నుంచి విధులు బహిష్కరించి సమ్మెకు దిగారు. తమ దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ సమ్మెకు పిలుపునిచ్చారు.

పట్టణంలో పరిస్థితి కార్మికులు విధులకు దూరంగా ఉండటంతో పట్టణం లో చెత్త సేకరణ, రోడ్ల శుభ్రత, డ్రైనేజీ పనులతో సహా పారిశుద్ధ్య కార్యకలాపాలు ఎక్కడి కక్కడ నిలిచిపోయాయి. దీంతో పలు ప్రాంతాల్లో చెత్త పేరుకుపోవడం, పౌరులకు అసౌకర్యం ఏర్పడు తున్నాయి.కార్మికుల డిమాండ్లు మున్సిపల్ కార్మికులు వేతనాల చెల్లింపు, ఈఎస్ఐ మరియు గుర్తింపు కార్డులు, రక్షణ సామగ్రి, ప్రమాద బీమా, అదనపు కార్మిక నియామకం వంటి అంశాల పై డిమాండ్లు చేస్తున్నారు. పదవీ విరమణ చేసిన లేదా విధి నిర్వహణ లో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కూడా ప్రధాన డిమాండ్ చేశారు. యూనియన్ ఆరోపణలు అక్టోబర్ 29 న మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, వారం రోజుల్లో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ తెలిపారు. అయినా అధికారుల నుంచి సరైన స్పందన రాకపోవడం తో సమ్మెకు దిగినట్లు ఆయన ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కమిషనర్, పాలకవర్గం బాధ్యత వహించాలని, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేరనట్లయితే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

వేములవాడ, నవంబర్ 05(వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధి లోని నాంపల్లి శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం లో నిర్వహిస్తున్న ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భం గా విప్ కు ఆలయ నిర్వాహకులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయాల్లో నిర్వహించే ఇటువంటి ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడం తో పాటు సంప్రదాయాలు, సంస్కృతి ని భావితరాలకు అందించడం లో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటాయని తెలిపారు.



ప్రజ్ఞాభారతి పాటల పోటీలలో ఆల్ఫోర్స్ విద్యార్థులకు ప్రథమ బహుమతి

కరీంనగర్,నవంబర్ 05(వాయిస్ టుడే): ప్రజ్ఞాభారతి వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతిభా పోటీల నిర్వహణలో ఆల్ఫోర్స్ ఈ టెక్నో విద్యార్థులకు ప్రథమ బహుమతి,ప్రోత్సాహక బహుమతులు లభించాయి.ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పాటల పోటీలలో పాల్గొనడం ద్వారా ఉల్లాసం కలుగుతుందని మరియు ప్రత్యేక గుర్తింపు వస్తుందని చెప్పారు. ప్రజ్ఞాభారతి వారు అనేక పోటీలను నిర్వహిస్తున్నదని ప్రధానంగా వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తున్నాయని మరియు వారిలో దేశభక్తిని పెంపొందిస్తున్నాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు.పాడిన పాటలకు ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని మరియు చక్కగా పాడిన వాటికి బహుమతులు వస్తాయని వారు చెప్పారు.ఈ క్రమంలో పాఠశాలకు చెందినటువంటి ఏ.అభిరామ్,10వ తరగతి.అద్భుతమైన ప్రదర్శన కనబరిచి ఆకర్షించాడని చెప్పారు. మరియు ప్రథమ బహుమతిని గెలుచుకున్నాడని చెప్పారు. అదేవిధంగా వి.శ్రీనిధి,పదో తరగతి, ప్రోత్సాహక బహుమతి గెలుచుకున్నదని చెప్పారు.పాటల పోటీలలో పాల్గొనడం ద్వారా ఉల్లాసం కలుగుతుందని మరియు ప్రత్యేక గుర్తింపు వస్తుందని వారు మాట్లాడారు.

VOICE OF PRAJALU
వాయిస్
ప్రజల గొంతుక - నిజం కోసం.. ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
శుక్రవారం 6 నవంబరు 2026



పేదల సొంతింటి కలను నిజం చేస్తూ... ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు భరోసా

గోవింద్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్న జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి

జహీరాబాద్,వాయిస్ టుడే నవంబర్05: జహీరాబాద్ మండలం లోని గోవింద్ పూర్ గ్రామంలో లబ్దిదారులు.పోసాని.నరసింహులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని గురువారం జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి ప్రారంభించారు.ఈసందర్భంగా లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.వారు మాట్లాడుతూ.... ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాల సొంతింటి కల సాకారం అవుతూ, వారి జీవితాల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ప్రతి అర్హ కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇందిరమ్మ ఇళ్లు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడటంతో పాటు, పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ సామాజిక పురోగతికి బాటలు వేస్తున్నాయి అన్నారు.ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,సీనియర్ నాయకులు నర్సింహులు,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ ఇమామ్ పటేల్,రాములు మరియు గోవింద్ పూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు వీరన్న,గోపాల్,సంజీవ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.



నీరు పేదలకు సీఎం సహాయ నిధి వరం

లబ్ధిదారుల కుటుంబాలకు ఎల్ ఓ సి చెక్కులు అందజేసిన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ వాయిస్ టుడే నవంబర్ 05: జహీరాబాద్ మండల పరిధిలోని నిరుపేద కుటుంబాలకు ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.4 లక్షల విలువైన గూజ (లెటర్ ఆఫ్ క్రెడిట్) చెక్కులను జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు లబ్ధిదారుల కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా జహీరాబాద్ మండలం.శేకాపూర్ గ్రామానికి చెందిన బేబీ ఆఫ్ షిఫా వసుధ్‌కు రూ.2 లక్షలులి , కాశీంపూర్ గ్రామానికి చెందిన ఇప్పెపల్లి మల్లేశంకు రూ.2 లక్షల.చొప్పున మొత్తం రూ.4 లక్షల గూజ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు గారు మాట్లాడుతూ, పేద మరియు నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరికీ వైద్యం అందకుండా ఉండకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి సహాయాన్ని అందిస్తోందని . అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం, సర్పంచ్ చేశముద్దీన్,మాజి సర్పంచ్ చిన్న రెడ్డి, సైఫ్ ఉద్దీన్,ప్రసాద్,ప్రేమ్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మూడు తరాల అమృత బంధం

శ్రీకాళహస్తి శ్రీ చైతన్యలో శతాహ్లాద మహోత్సవం

శ్రీకాళహస్తి(వాయిస్ టుడే) నవంబర్ 05: శ్రీకాళహస్తి స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ విభాగం ఆధ్వర్యంలో ఆడపిల్లల ప్రాముఖ్యతను, కుటుంబంలో వారి విలువను చాటిచెప్పడంతో పాటు మూడు తరాల మధ్య ప్రేమానుబంధాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో 'కూతుళ్లతో నూరు రోజుల వేడుక' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అమ్మమ్మలు,నానమ్మలు, తల్లులు, చిన్నారులు మూడు తరాల ప్రతినిధులుగా హాజరై పాఠశాల ప్రాంగణంలో సందడి చేశారు. వివిధ ఆటపాటలు, వినోదభరితమైన గేమ్స్‌లో ఉత్సాహంగా పాల్గొంటూ ఆనందంగా గడిపారు. మూడు తరాల వారు ఒకే వేదికపై కలిసి సమయాన్ని గడపడం అందరిలోనూ మధురానుభూతిని, మరపురాని జ్ఞాపకాలను నింపింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎ. రూపాదేవి మాట్లాడుతూ.. ఆడపిల్లలు కుటుంబానికి భారం కాదు.. జీవితానికి ఆనందం. ఆడపిల్లలను గౌరవించే కుటుంబం అభివృద్ధి చెందుతుందని, వారికి సముచితమైన అవకాశాలు కల్పించే సమాజం ప్రగతిపథంలో పయనిస్తుందని అన్నారు.ఏజీఎం సురేష్ మాట్లాడుతూ. ఆడపిల్లలకు సమాన అవకాశాలతో పాటు ప్రేమ, ప్రోత్సాహం అందించినప్పుడే వారు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జులు వాసంతి, కల్పనతో పాటు ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిఫాల్టర్ రైస్ మిల్లర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద వారి ఆస్తులను జప్తు చేయాలి

సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



కరీంనగర్,నవంబర్ 05(వాయిస్ టుడే): సీఎంఆర్ ధాన్యాన్ని ప్రక్క దారి పట్టించిన 40 మంది మిల్లర్ల పై చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కు సిపిఐ నేతలు వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ జిల్లాలో సీఎంఆర్ టెండర్ ధాన్యం బకాయిపడి డిఫాల్టర్లైన రైస్ మిల్లర్లపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద వారి ఆస్తులతో పాటు శూరిటీలుగా ఉన్న వారి ఆస్తులను కూడా జప్తు చేయాలని సిపిఐ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లాలో 40 మందికి పైగా రైస్ మిల్లర్స్ సీఎంఆర్ ధాన్యాన్ని ప్రక్క దారి పట్టించి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకున్నారని, సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి,జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ 250 కోట్ల రూపాయలకు పైగా మిల్లర్లు ప్రభుత్వానికి బకాయి ఉన్నారనే సమాచారం తెలుస్తుందని, డిఫాల్టర్ల నుండి ప్రజాధనాన్ని రికవరీ చేయడానికి రెవెన్యూ అధికారులు నామమాత్రంగా నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారని, చట్ట ప్రకారం డిఫాల్టర్ల ఆస్తులు జప్తు చేయాలని, మిల్లర్లకు సివిల్ సప్లై కార్పొరేషన్ కు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం డిఫాల్టర్లకు షూరిటీగా ఉన్న వారి ఆస్తులను కూడా జప్తు చేయాల్సిన అవసరం ఉందని,వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని అన్నారు.జిల్లావ్యాప్తంగా ఏ రైస్ మిల్లు నైనా రిజిస్ట్రేషన్ చేయాలంటే అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)ఎన్ఓ సి అవసరముంటుందని,ఈ విషయాన్ని మూడుసంవత్సరాలలో పలుమార్లు జిల్లా రిజిస్ట్రార్ కు కూడా అడిషనల్ కలెక్టర్ లేఖ రాశారని,కానీ జిల్లాలో డిఫాల్ట్ గా ఉన్న ఇద్దరు మిల్లర్లు మిల్లులను అమ్ముకున్నారని, చొప్పదండి లోని శ్రీ శ్వేత రైస్ మిల్లు యజమాని 5 కోట్ల మేరకు బకాయి ఉన్నప్పటికీ ఎలాంటి ఎన్ ఓ సి లేకుండా రెండేళ్ల క్రితం వేరొకరికి రిజిస్ట్రేషన్ చేశారని, అలాగే కరీంనగర్ రూరల్ మండలం గోపాల్ పూర్ లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ కేరాఫ్ ఆదిత్య ఇండస్ట్రీస్ యజమానిప్రభుత్వానికి 2022- 2023 సంవత్సరానికి 6.19 కోట్ల బకాయి ఉందని,ఇది కూడా ఎలాంటి ఎన్ఓసి లేకుండానే వేరొకరికి అమ్మరని,జిల్లా సబ్ రిజిస్ట్రార్ కూడా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేశారని,రిజిస్ట్రేషన్ శాఖ అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోచుకుని బకాయిదారులంతా హైకోర్టుకు వెళ్లి ముందస్తు బెయిలు తెచ్చుకుని అరెస్టులనుంచి తప్పించుకొని ఎదేచ్ఛగా తిరుగుతున్నారని జిల్లా ఉన్నతాధికారులు,ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని డిఫాల్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని, వారి ఆస్తులను వెంటనే జప్తు చేయాలని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,న్యాలపట్ల రాజు,జిల్లా కౌన్సిల్ సభ్యులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నునావత్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మురుసు తుఫాన్ బాధిత రైతులకు తక్షణ నష్టపరిహారం అందించాలి

– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం ఉమ్మడి కారుకొండ పంచాయతీ పరిధిలో మురుసు తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను గురువారం సీపీఐ నాయకుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి, పత్తి, మిరప పంటలను పరిశీలించి రైతుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, అప్పులు చేసి పంటలు సాగు చేశారని, పంట చేతికొచ్చే సమయంలో మురుసు తుఫాన్ రూపంలో ప్రకృతి విపత్తు విరుచుకుపడటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వరి, పత్తి, మిరప పంటలు దెబ్బతినడంతో రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేక తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులతో క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి, తగిన నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కళ్లెం సత్యనారాయణ, గౌడి చక్రయ్య, కళ్లెం పూర్ణచందర్ రావు, యాల్లావుల ఉపేందర్, కళ్లెం మల్లయ్య, కళ్లెం శ్రీశైలం,యాల్లవుల వెంకటేశ్వర్లు, కళ్లెం పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.



చదువు, సంస్కారాలే ఉజ్వల భవితకు పునాది

లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

మంచిర్యాల,నవంబర్ 05(వాయిస్ టుడే): ప్రతి వ్యక్తి ఎదుగుదలకు పటిష్టమైన పూనాది తాను ఆర్జించిన విద్య, సంస్కారవంతమైన జీవనశైలి మాత్రమే అని ప్రముఖ కాలమిస్టు,విశ్రాంత ప్రిన్సిపాల్,లీడ్ ఇండియా అధ్యక్షులు లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.మంచిర్యాల జిల్లాకు చెందిన పిఎమ్ శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల,రేచిని ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ విజ్ఞాన సమపార్జన ఒక నిరంతర ప్రక్రియ అని,ప్రతి రోజు,ప్రతి క్షణం తెలియని విషయాలను తెలుసుకోవడానికి కృషి చేయాలని సూచించారు.అర్ధం కాని పాఠ్యాంశాలను అడిగి తెలుసుకోవాలని, అజ్ఞానమనే చీకట్లోంచి జ్ఞానమనే వెలుగులోకి రావాలని కోరారు.స్వల్ప, మాధ్యమిక,దీర్ఘకాలిక లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని దశల వారీగా సాధిస్తూ సమోన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు.చదువుకు పేదరికం అడ్డుకాదని,కసితో కృషి చేసి చదువుల తల్లి దీవెనలతో జ్ఞానవంతులు,సద్గుణవంతులు కావాలని మార్గనిర్దేశం చేశారు.లీడ్ ఇండియా-2047 స్వచ్ఛంద సంస్థ బాధ్యులు శ్రీనివాసాచారి చారి,నర్సింహులు, సత్యప్రకాశ్ శిక్షకుల నేతృత్వంలో తల్లితండ్రులకు తమ పిల్లల చేతుల మీదుగా పాదపూజ చేయించారు. అనంతరం అతిథులను హెచ్ఎం ప్రదీప్ నాయకత్వంలో పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది.

అక్రమ కబ్జా ఇంటి నంబరును రద్దు చేయాలి

– మున్సిపల్ కార్యాలయం ఎదుట బాధితుల ప్లకార్డులతో ధర్నా

– ఆరు నెలలుగా ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన

– లీగల్ ఒపీనియన్ వచ్చిన తర్వాత నిబంధనల ప్రకారం చర్యలు

– మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా నవంబర్ 05 వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణంలోని సర్వే నంబర్ 948లో తమకు చెందిన భూమిని అక్రమంగా కబ్జా చేసి, పశువుల షెడ్డుకు మున్సిపల్ అధికారులు అక్రమంగా ఇంటి నంబరు కేటాయించారని ఆరోపిస్తూ బాధితులు గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో ధర్నా నిర్వహించారు. గత ఆరు నెలలుగా ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అక్రమంగా కేటాయించిన ఇంటి నంబరును రద్దు చేసి తమకు న్యాయం చేయాలని, జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ముప్పై మూడు గుంటల భూమి తమదేనని బాధితుల వాదన పట్టణంలోని పూసాల రోడ్డుకు చెందిన కౌన్సిలర్ గరిగె శోభారాణి శ్రీనివాస్, గరిగె తిరుమల, సాహిత్ సౌమ్య, గాజుల పోచం సరోజన, గరిగె సృజన్ తెలిపిన వివరాల ప్రకారం తమ మామ గరిగె మధురయ్య సర్వే నంబర్ 948లో ముప్పై మూడు గుంటల భూమిని కొనుగోలు చేశారని, గతంలో ఆ స్థలాన్ని పశువుల కొట్టంగా వినియోగించేవారని తెలిపారు.రెండు వేల ఏడు లో పట్టణానికి చెందిన రెండో వార్డు కౌన్సిలర్ గాజుల రాజమల్లు, దొడ్ల శ్రీనివాస్ పేరుతో పన్నెండు గుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. దీనిపై రెండు వేల పన్నెండు లో కోర్టును ఆశ్రయించగా, రెండు వేల పద్నాలుగు లో తీర్పు తమకు అనుకూలంగా వచ్చిందని బాధితులు పేర్కొన్నారు.

నకిలీ పత్రాలతో ఇంటి నంబరు పొందారని ఆరోపణ

కోర్టు తీర్పు తమకు అనుకూలంగా వచ్చినప్పటికీ, రెండు వేల ఇరవై ఒకటి లో గాజుల రాజమల్లు నకిలీ పత్రాలు సృష్టించి తమ పశువుల షెడ్డుకు మున్సిపల్ కార్యాలయం నుంచి ఇంటి నంబరు పొందారని బాధితులు ఆరోపించారు. అనంతరం గాజుల రాజమల్లు సతీమణి గాజుల రాజ్యలక్ష్మి మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న సమయంలో తమ కుమారుడు గాజుల హరీష్ పేరుపై మరో నాలుగు గుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారని పేర్కొన్నారు.

ఈ వ్యవహారంపై ఆరు నెలల క్రితమే మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి, అక్రమంగా కేటాయించిన ఇంటి నంబరును రద్దు చేయాలని వినతిపత్రం సమర్పించినప్పటికీ అధికారులు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో విసిగిపోయిన బాధితులు గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నాకు దిగారు. తమకు న్యాయం చేయాలని, అధికారులు వెంటనే స్పందించాలని నినాదాలు చేశారు.బాధితుల ధర్నా విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అక్కడికి చేరుకుని వారితో మాట్లాడారు. అనంతరం అక్రమ ఇంటి నంబరు వ్యవహారంపై వివరణ ఇస్తూ, ఈ అంశానికి సంబంధించి ప్రస్తుతం లీగల్ ఒపీనియన్ రావాల్సి ఉందని తెలిపారు. న్యాయపరమైన అభిప్రాయం అందిన తర్వాత నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ వ్యవహారం తాను కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టకముందు జరిగినదని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ జరిపించాలని బాధితులు కోరారు. తమ భూమికి సంబంధించిన వివాదాన్ని పరిష్కరించి, అక్రమంగా కేటాయించిన ఇంటి నంబరును రద్దు చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు..

ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క కామ్రేడ్ జేసిఎస్ ప్రసాద్

పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి



సూర్యాపేట జిల్లా (వాయిస్ టుడే) ప్రతినిధి నవంబర్ 6:- జంపాల చంద్రశేఖర ప్రసాద్ 51వ వర్ధంతి సందర్భంగా పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డు లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ..ప్రగతిశీల భావజాల వ్యాప్తి కొరకు అహర్నిశలు కృషిచేసి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘ నిర్మాణాన్ని రాష్ట్రవ్యాప్తంగా వ్యాపింప చేసిన ప్రగతిశీల ఉద్యమాల వేగుచుక్క కామ్రేడ్ జంపాల చంద్రశేఖర ప్రసాద్ ,కామ్రేడ్ జాజిరెడ్డి మరణం తరువాత ప్రగతిశీల శిబిరం అంతా చల్లా చదరం అవుతున్న సందర్భంలో ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి కామ్రేడ్ జంపాల చంద్రశేఖర ప్రసాద్ తిరిగి ప్రగతిశీల బాటలో పయనింపజేసే ఆలోచనలను అందరికీ నూరిపోసి కోదాడ వేదికగా పిడిఎస్యు విద్యార్థి ఉద్యమ ముసాయిదాను తయారు చేశారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా రాష్ట్రవ్యాప్త విద్యార్థి సంఘంగా రూపాంతరం చెందడంలో క్రియాశీలకంగా వ్యవహరించి కామ్రేడ్ జార్జిరెడ్డి ఆలోచనలను కామ్రేడు జేసిఎస్ ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేసే క్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లందు మండలం చీకటి గండ్ల అడవుల్లో పోలీసులు ఎమర్జెన్సీలో కాల్చి చంపారు కామ్రేడ్ జే సి ఎస్ మరణించి నేటికీ సరిగ్గా 51 సంవత్సరాలు కావస్తున్న ఆయన కలలుగన్న సమాజం కోసం నిరంతరం ఆయన వారసులుగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు కార్యకర్తలు అహర్నిశలు కృషి చేస్తున్నారు అందుకే కామ్రేడ్ జే సి ఎస్ ప్రసాదును ప్రగతిశీల ఉద్యమాల దిక్సూచిగా విద్యార్థి ఉద్యమాల వేగుచుక్కగా అభివర్ణిస్తారు కామ్రేడ్ జేసిఎస్ ప్రసాద్ ఏ మత ఉన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాడు సమాజంలో శాస్త్రవేత్తను సాధించాలని సమసమాజం రావాలని ఆకాంక్షించాడు ఆ సమాజం వచ్చేంతవరకు తమ ఆశయ అడుగుజాడల్లో పయనించడమే కామ్రేడ్ జంపాల చంద్రశేఖర ప్రసాద్ కి ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు ప్రవీణ్, యుగేందర్ గోపి, మహేష్, నవీన్,వినయ్, కుమార్, పవన్, శ్రీధర్, అఖిల్ ,రాము, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



చిట్టత్తూరు ఎంపీటీసీ స్థానంలో కూటమి పార్టీల మధ్య ఆసక్తికర పోటీ

బీజేపీ, జనసేన అభ్యర్థులు బరిలో
పోలింగ్ సరళిని పరిశీలించిన ఇరు పార్టీల నేతలు

శ్రీకాళహస్తి(వాయిస్ టుడే) నవంబర్ 05. నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం చిట్టత్తూరు సెగ్మెంట్ ఎంపీటీసీ స్థానంలో ఆసక్తికర రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో కూటమి భాగస్వాములుగా ఉన్న భారతీయ జనతా పార్టీ బీజేపీ జనసేన పార్టీల అభ్యర్థులే ఒకే ఎంపీటీసీ స్థానంలో పోటీ పడుతుండటంతో ఈ ఎన్నిక స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఇరు పార్టీల అభ్యర్థుల మధ్య జరుగుతున్న పోటీపై తొట్టంబేడు మండలంతో పాటు శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల్లోనూ ఆసక్తి నెలకొంది.గురువారం ఉదయం నుంచే చిట్టత్తూరు సెగ్మెంట్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సరళిని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జనసేన పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి, శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ నంబర్ 1, 2లను సందర్శించి పోలింగ్ నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థిని స్వేచ్ఛగా ఎన్నుకోవాలని వారు కోరారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ మాట్లాడుతూ.. తొట్టంబేడు మండలంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ తరఫున ఎంపీటీసీ అభ్యర్థిగా కిష్టయ్య, జడ్పీటీసీ అభ్యర్థిగా రావెళ్ల మునిరాజా నాయుడు పోటీలో ఉన్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీతో కూడిన కూటమి బలపరిచిన అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలపాలని కోరారు.జనసేన పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ. ఒకే ఎంపీటీసీ సెగ్మెంట్ పరిధిలో కూటమి భాగస్వామ్య పార్టీలైన జనసేన, బీజేపీ అభ్యర్థులు పోటీలో ఉండటం ఈ ఎన్నికల్లో ప్రత్యేకతగా నిలిచిందన్నారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేసే అభ్యర్థులను ఓటర్లు తమ అమూల్యమైన ఓటుతో ఆదరించాలని కోరారు. జనసేన పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి వై. మణికి ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు.

తండ్రి వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు స్ఫూర్తిదాయక కార్యక్రమం

వ్యవసాయం, వాతావరణ మార్పులపై వ్యాసరచన పోటీలు
పాఠశాలకు చెస్ బోర్డుల వితరణ



కంగ్టి, నవంబర్ 5: తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థుల వికాసానికి తోడ్పడే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కంగ్టి మండలంలోని ఉపాధ్యాయులు, గ్రామస్థులు ప్రశంసించారు. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యవసాయ విస్తరణ అధికారి గాండ్ల సంతోష్ తన తండ్రి స్వర్గీయ గాండ్ల హన్మండ్లు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం విద్యార్థి వికాస కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయం, భూమి, ప్రకృతిపై తన తండ్రికి ఉన్న మక్కువను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఉన్నత పాఠశాల విద్యార్థులకు 'వ్యవసాయం, వాతావరణం, మానవ జీవితంపై ఎల్‌నినో ప్రభావం' అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. వాతావరణ మార్పులు, వ్యవసాయ రంగంపై వాటి ప్రభావం, రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లపై విద్యార్థులు తమ ఆలోచనలను వ్యాసాల రూపంలో వ్యక్తం చేశారు.

పోటీలో ప్రతిభ కనబరిచిన భానోత్ అరవింద్ ప్రథమ, రాథోడ్ దేవి ప్రసాద్ ద్వితీయ, రాథోడ్ భగవాన్ తృతీయ బహుమతులు అందుకున్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల్లో ఏకాగ్రత, తార్కిక ఆలోచనా శక్తిని పెంపొందించేందుకు పాఠశాలకు నాణ్యమైన చెస్ బోర్డులను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. తండ్రి జ్ఞాపకార్థం ఆలయాల నిర్మాణం వంటి కార్యక్రమాలతో పాటు పేద విద్యార్థుల చదువు, మానసిక వికాసానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమని నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణ ముదిరాజ్, మండల వ్యవసాయ అధికారి హరీష్ పవర్, పంచాయతీ కార్యదర్శి పవన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గాండ్ల సంతోష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కోతలు పూర్తవుతున్నా.. కొనుగోలు కేంద్రం ఏదీ?

పోచారంలో 60 ఎకరాల్లో వరి కోతలు పూర్తి.. కల్లాల్లోనే ధాన్యం

కేంద్రం ప్రారంభించకపోవడంతో రైతుల ఎదురుచూపులు

పుల్కల్: పంట చేతికొచ్చినా ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రం అందుబాటులో లేకపోవడంతో పోచారం గ్రామ రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పుల్కల్ మండల పరిధిలోని ఈ గ్రామంలో ఇప్పటికే సుమారు 60 ఎకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయి. ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉన్నప్పటికీ కేంద్రం ప్రారంభించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

ప్రతి వరి సీజన్‌లో గ్రామంలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తుండటంతో ఈసారి కూడా సకాలంలో కొనుగోళ్లు ప్రారంభమవుతాయని రైతులు ఆశించారు. అయితే కోతలు పూర్తవుతున్నా కేంద్రం ఏర్పాటుపై అధికారులు స్పష్టత ఇవ్వకపోవడంతో నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

కల్లాల్లోనే ధాన్యం.. వర్షాలతో ముప్పు

కోతలు పూర్తిచేసిన రైతులు ధాన్యాన్ని కల్లాల్లో ఆరబోస్తూ కొనుగోలు కేంద్రం ప్రారంభం కోసం ఎదురుచూస్తున్నారు. ఎక్కువ రోజులు ధాన్యాన్ని కల్లాల్లోనే నిల్వ ఉంచాల్సి రావడంతో అకాల వర్షాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు ధాన్యం తడిస్తే నాణ్యత దెబ్బతిని నష్టపోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు.





ఇతర కేంద్రాలకు తరలిస్తే అదనపు ఖర్చులు

గ్రామంలో కొనుగోలు కేంద్రం అందుబాటులో లేకపోతే ఇతర గ్రామాలకు ధాన్యం తరలించాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు. దీంతో రవాణా ఖర్చులతో పాటు ధాన్యం ఎగుమతి, దిగుమతుల ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొంటున్నారు. ఇప్పటికే సాగు ఖర్చులతో ఆర్థిక భారాన్ని మోస్తున్న తమపై అదనపు ఖర్చులు పడటం భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు వెంటనే స్పందించాలి

గతంలో ప్రతి సీజన్‌లో గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేవారని, ఈసారి మాత్రం ఎందుకు జాప్యం జరుగుతోందో అర్థం కావడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని కోరుతున్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన తేదీని ప్రకటించి రైతులకు భరోసా

ప్రశాంత వాతావరణంలో పోలింగ్

ఓటు హక్కు వినియోగించుకున్న వైకాపా, టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థులు



శ్రీకాళహస్తి(వాయిస్ టుడే) నవంబర్ 05: శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని తొట్టంబేడు మండలంలో గురువారం జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది.మండలవ్యాప్తంగా ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా తొట్టంబేడు మండలం పొయ్య గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో వైకాపా జడ్పీటీసీ అభ్యర్థి ఉన్నం వాసుదేవ నాయుడు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పోలీసుల బందోబస్తు మధ్య అధికారులు నిర్వహిస్తున్నారని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.కొన్ని ప్రాంతాల్లో కూటమి నాయకులు తమ అనుచరులతో గుంపులుగా ఉండటం వల్ల స్వల్ప ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. దీనిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి, ఏ పార్టీకి చెందిన వారైనా పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులుగాఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగితే తొట్టంబేడు మండలంలో వైకాపా అఖండ మెజార్టీతో విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మరోవైపు తొట్టంబేడు మండలం చిన్నసింగమల గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి రావెళ్ల మునిరాజు నాయుడు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా తెలుగుదేశం పార్టీ పూర్తిస్థాయిలో సహకరిస్తోందని తెలిపారు. పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేస్తున్నారని అన్నారు.వైకాపా జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు తమకు ప్రాణహాని ఉందంటూ ప్రచార మాధ్యమాల్లో వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ఎవరూ వైకాపా నాయకులను భయభ్రాంతులకు గురిచేయడం లేదని, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. అవసరమైతే వైకాపా అభ్యర్థులను తన సొంత కారులోనే పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యానించారు.కూటమి ప్రభుత్వంపై బురదజల్లడమే లక్ష్యంగా వైకాపా నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఇప్పటికే తమ ఓటు ఎవరికి వేయాలనే విషయంపై నిర్ణయానికి వచ్చారని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి గొడవలకు తావివ్వకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా అన్ని పార్టీల నాయకులు సహకరించాలని రావెళ్ల మునిరాజు నాయుడు కోరారు.

తొట్టంబేడులో ప్రశాంతంగా కొనసాగుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ పోలింగ్

పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి రావెళ్ల మునిరాజు నాయుడు



శ్రీకాళహస్తి(వాయిస్ టుడే) నవంబర్ 05: శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని తొట్టంబేడు మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ గురువారం ఉదయం నుంచే ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోంది. మండల వ్యాప్తంగా ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేస్తున్నారు.ఈ నేపథ్యంలో తొట్టంబేడు మండలం చిన్నసింగమల గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి రావెళ్ల మునిరాజు నాయుడు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ. తొట్టంబేడు మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు తెలుగుదేశం పార్టీ పూర్తి స్థాయిలో సహకరిస్తోందని తెలిపారు. పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకుంటుండటం సంతోషకరమన్నారు. వైకాపా జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు తమకు ప్రాణహాని ఉందంటూ ప్రచార మాధ్యమాల్లో వ్యాఖ్యానించడం హాస్యాస్పదమని విమర్శించారు. వైకాపా నాయకులను ఎవరూ భయభ్రాంతులకు గురిచేయడం లేదని, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. అవసరమైతే వైకాపా అభ్యర్థులను తన సొంత కారులోనే పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యానించారు.కూటమి ప్రభుత్వంపై బురదజల్లడమే లక్ష్యంగా వైకాపా నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఇప్పటికే ఎవరికి ఓటు వేయాలనే విషయంలో స్పష్టమైన నిర్ణయానికి వచ్చారని, తమకు నచ్చిన అభ్యర్థులను గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా వైకాపా నాయకులు సహకరించాలని మునిరాజు నాయుడు కోరారు.



16వ వార్డు పరిధిలో జోరుగా మరమ్మతు పనులు

మక్తల్ 05 నవంబర్ వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ మున్సిపాలిటీ 16వ వార్డు పరిధి ఆనంపల్లి వీధిలో రహదారి మరమ్మతు పనులు జోరుగా సాగుతున్నాయి. మిషన్ భగీరథ పైప్ లైన్ పనుల సందర్భంగా రోడ్డుపై ఉన్న మట్టి తొలగించి, పూర్తిగా మరమ్మతులు చేసి, రహదారి పనులు రాకపోకలకు అనుగుణంగా చేపడుతున్నామని వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు అల్కూరి రవికుమార్, స్థానిక నాయకులు అన్నంపల్లి రమేష్, కడిచూర్ రాజేష్, నవీన్, ప్రవీణ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు

VOICE OF PRAJALU
వాయిస్
ప్రజల గొంతుక - విజయం కోసం.. ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
శుక్రవారం 6 నవంబరు 2026



బిఆర్ఎస్‌లో చేరిన నల్ల వినయ్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) నవంబర్ 05 నిర్మల్ జిల్లా: నిర్మల్ నియోజకవర్గానికి చెందిన ఎన్ఆర్ఐ నల్ల వినయ్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్ పార్టీ కండువా కప్పి నల్ల వినయ్ రెడ్డి ని పార్టీలోకి ఆహ్వానించారు. యువత ఆకాంక్షలకు ప్రాధాన్యతనిస్తూ కేటీఆర్ ముందుకు సాగుతున్న నేపథ్యంలో, నిర్మల్ ప్రాంతానికి చెందిన మరో యువ నాయకుడు బిఆర్ఎస్ పార్టీలో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. యువతలో పెరుగుతున్న రాజకీయ చైతన్యం, పార్టీ కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం ఈ చేరికతో మరోసారి చర్చనీయాంశంగా మారింది.

నిర్మల్ గడ్డపై యువ గర్జన. బిఆర్ఎస్‌లో కొత్త ఉత్సాహం!

ఈ నెల 11న నిర్వహించనున్న యువ గర్జన సభ నేపథ్యంలో నల్ల వినయ్ రెడ్డి చేరికకు ప్రాధాన్యత ఏర్పడింది. యువతను రాజకీయాల్లో భాగస్వాములను చేస్తూ వారి ఆశయాలు ఆకాంక్షలకు వేదిక కల్పించే దిశగా బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ నిర్మల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి రాంకిష్ రెడ్డి ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ రాథోడ్ నిర్మల్ పట్టణ అధ్యక్షుడు రాము పాల్గొన్నారు.



ముసుసు తుఫాన్ దెబ్బకు పంట నష్టం

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : లక్ష్మీదేవిపల్లి మండలంలోని కారుకొండ క్లస్టర్ పరిధిలో గురువారం మండల వ్యవసాయ విస్తరణ అధికారి ప్రనూష పర్యటించి, మురుసు తుఫాన్ కారణంగా పంటలకు జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గాలులు, వర్షాల కారణంగా పంటలకు కలిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేస్తూ, పంటల ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పంటల సాగు వివరాలు, తుఫాన్ వల్ల ఎదురైన ఇబ్బందులు, పంట నష్టానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన పంటలకు సంబంధించిన వివరాలను నమోదు చేసుకుని, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు అవసరమైన పరిశీలన చేపట్టారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు దెబ్బతిన్న సమయంలో రైతులు ఆందోళన చెందకుండా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని, పంటల పరిస్థితిని బట్టి అధికారులు సూచించే సలహాలు, సూచనలు పాటించాలని ఈ సందర్భంగా ప్రనూష రైతులకు సూచించారు.



అండగా ఉంటాం.. ధైర్యంగా ఉండండి

మాజీ మంత్రి, బారతీయ రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన మాజీ మంత్రి, బారతీయ రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి రాయికల్ మండలం వ్యాప్తంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని వారి నివాసాల్లో కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు మరియు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఆపద సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.లిలిఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్మెన్ కటకం రవీందర్ నాయకులు బర్కం మల్లేశం,గోపి రాజిరెడ్డి, గుమ్మడి సంతోష్, నాగరాజు, షకీర్, నవీన్, నరేష్, కొయ్యడి మైపాల్, సాయి , సాయి,తేజ, మారంపల్లి గంగాధర్, జగదీష్, సతీష్, జలపతి రెడ్డి,గంగారెడ్డి, హరీష్ రావు, మండ రమేష్, సుధీర్, ఏనుగందుల రవి, కర్నాక మహేందర్, రాంప్రసాద్, మంజూరు, ప్రశాంత్ రావు, రాజేందర్, లక్ష్మణ్, చిన్న, రాజేందర్, రమేష్,హన్మంత్ రెడ్డి, విష్ణు, శేఖర్,రాజిరెడ్డి, .గంగారెడ్డి,నందు నాయక్, మహేష్,రాజు,సుధాకర్ రెడ్డి, గంగాధర్,సంతోష్ రావు, వెంకటేశ్వర్లు, రాజేశ్వరరావు, రామపతి రావు, సత్యం గౌడ్, బీమారెడ్డి,తిరుపతి రెడ్డి,రాజేందర్ రెడ్డి, గంగాధర్, కిషన్,స్వామి, బొమ్మేన తిరుపతి, ముజ్జు, బాపన్న,రాజేందర్ రెడ్డి, అంజత్, కొత్తూరి రాకేష్, సత్యంరాజు,తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుడు మరణించినా అందని ప్రమాద బీమా పరిహారం

చోద్యం చూస్తున్న ఇన్సూరెన్స్, లేబర్ అధికారులు!

ఏడాదిగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న బాధిత కుటుంబం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) నవంబర్ 05 నిర్మల్ జిల్లా: ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ గ్రామానికి చెందిన దండుగుల ఎల్లయ్య భవన నిర్మాణ రంగంలో స్టోన్ కట్టర్, కూలి గా పనిచేస్తూ జీవనం సాగించేవారు. ఆయన తెలంగాణా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు లో కార్మికుడిగా 120 రూపాయలు చెల్లించి సభ్యత్వం నమోదు చేసుకున్నారు. దురదృష్టవశాత్తు, 31.10.2025న వ్యవసాయ బావి వద్ద జరిగిన ప్రమాదంలో ఎల్లయ్య పడి మరణించారు. దీంతో ఆయన భార్య వెంకటనర్సమ్మ, కుటుంబ సభ్యులు జీవనాధారం కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఎల్లయ్యకు బి ఓ సి డబ్ల్యూ కార్మికుల సంక్షేమ బోర్డులో రిజిస్ట్రేషన్ ఉన్నప్పటికీ, ప్రమాద మరణానికి సంబంధించిన బీమా పరిహారం, ఇతర సంక్షేమ ప్రయోజనాలు ఇప్పటివరకు కుటుంబానికి అందలేదు. పరిహారం కోసం బాధిత కుటుంబం నిర్మల్ జిల్లా కార్మిక శాఖ కార్యాలయాన్ని హైదరాబాద్‌లోని సంబంధిత కార్మిక శాఖ కార్యాలయాలను సంప్రదించినప్పటికీ, కార్మికుడికి సంబంధించిన బీమా వివరాలు అందుబాటులో లేవనే సమాధానాలు ఎదురవుతున్నాయి. ఈ విషయాన్ని ప్రవాసి మిత్ర కార్మిక సంఘం అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల దృష్టికి మృతుని అల్లుడు ఈడగొట్టు మోహన్ తీసుకరాగ, కలిసి హైదరాబాద్ వెళ్లి ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, రాష్ట్ర నోడల్ అధికారి శ్రీ కె. విద్యాసాగర్ కి కూడా సమస్యను వివరించారు.

ఈ సందర్భంగా ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్వదేశ్ పరికిపండ్ల మాట్లాడుతూ భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డులో నమోదు చేసుకున్న కార్మికుడు ప్రమాదంలో మరణించినప్పుడు, అతని కుటుంబానికి సకాలంలో పరిహారం అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని పేర్కొన్నారు. కార్మికుడు జీవించి ఉన్నప్పుడు సంక్షేమ బోర్డులో నమోదు చేసుకుని, మరణించిన తర్వాత అతని కుటుంబం పరిహారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రావడం విచారకరమని అన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, దండుగుల ఎల్లయ్య కుటుంబానికి అర్హమైన ప్రమాద మరణ పరిహారం, అంత్యక్రియల ఖర్చులు మరియు ఇతర సంక్షేమ ప్రయోజనాలను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.





ఉపాధ్యాయునికి ఘన సన్మానం

రాయికల్(వాయిస్ టుడే): విద్యారంగంలో 31 సంవత్సరాల సుదీర్ఘ సేవలు మరియు ప్లాస్టిక్ నిర్మూలన వంటి సామాజిక కార్యక్రమాల్లో సేవలందిస్తున్న ఉపాధ్యాయుడు బొల్లె చిన్నయ్య సేవలను గుర్తించి అమెరికాలోని లూసియానా యూనివర్సిటీ చిన్నయ్య కు గౌరవ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుని సామాజిక సేవలను విద్యారంగం పట్ల ఆయనకున్న అంకిత భావాన్ని విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుంగూరు సురేష్ మరియు గుర్రం శ్రీనివాస్ గౌడ్ టిఆర్టిఎఫ్ సంఘ రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శేఖర్ జిల్లా శాఖ ఉపాధ్యక్షులు రాజన్న జిల్లా కార్యదర్శులు గిరిధర్ ఎలిగేటి రాజా కిషోర్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు బొల్లె గంగాధర్ మరియు పల్లి రాజేందర్ కార్యవర్గ సభ్యులు కటకం మధు సూధన్ సామల రాజకిరణ్ కార్తీక్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ప్రభుత్వ ప్రోత్సాహం

జూనియర్ కళాశాల విద్యార్థి యశ్వంత్ ఎంపిక



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా నవంబర్-05 వాయిస్ టుడే: సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి టి. యశ్వంత్ ఆర్చరీ క్రీడలో తన ప్రతిభను చాటుకుని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో తెలంగాణ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ రెండు వేల ఇరవై ఆరు సంవత్సర పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి అర్హత సాధించాడు.అమరావతిలో జాతీయ స్థాయి పోటీలు మహారాష్ట్ర రాష్ట్రంలోని అమరావతిలో డిసెంబర్ పదహారు నుంచి పంతొమ్మిదవ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి అండర్ పంతొమ్మిది సంవత్సరాల విభాగం ఆర్చరీ పోటీలలో యశ్వంత్ తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించనున్నాడు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల కళాశాల వర్గాలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి యశ్వంత్‌ను కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సి.హెచ్. ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు. యశ్వంత్ తన క్రీడా ప్రతిభతో కళాశాలకు మాత్రమే కాకుండా సుల్తానాబాద్ ప్రాంతానికి కూడా గర్వకారణంగా నిలిచాడని ప్రశంసించారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ ఇదే ఉత్సాహంతో రాణించి పతకం సాధించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.కళాశాల స్పోర్ట్స్ ఇన్‌చార్జి కె. సునీల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి యశ్వంత్ జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది విద్యార్థిని అభినందించి జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా నవంబర్ -05 వాయిస్ టుడే: రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించి, వారి కష్టానికి తగిన ప్రతిఫలం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు అన్నారు.సుల్తానాబాద్ మండలం లోని నారాయణరావు పల్లి, గొల్లపల్లి, సాంబయ్యపల్లి, దుబ్బపల్లి, ఐతరాజుపల్లి గ్రామాల్లో ఐకేపీ ఇందిరా క్రాంతి పథం సింగిల్ విండో సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఐదు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావడంతో ఆయా గ్రామాల రైతులకు ధాన్యం విక్రయించేందుకు స్థానికంగానే అవకాశం కలగనుంది. దీంతో రైతులకు రవాణా ఖర్చులు, సమయం ఆదా కావడంతో పాటు ధాన్యం విక్రయ ప్రక్రియ మరింత సులభతరం కానుంది.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్ లు , వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎండిన పంటలు పరిశీలించనున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు



నర్సాపూర్ (వాయిస్ టుడే) : వర్షాకాలంలో సాగు చేసిన వరి పంట ఎక్కువ శాతం ఎండిపోవడంతో వాటిని పరిశీలించడానికి హత్నూర మండలంలోని పలు గ్రామాలను సందర్శించడానికి మాజీమంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు రానున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి తెలిపారు. మండలంలోని సిరిపుర, నస్తిపూరు గ్రామ శివారులో ఎండిపోయిన వరి పంటను పరిశీలించ నున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు రావడంతో హత్నూర మండలంలోని సర్పంచులు మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసిలు బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.



తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

గుండ్ల మాచూనూర్ సర్పంచ్ శ్రీహరి

నర్సాపూర్ (వాయిస్ టుడే) : హత్నూర మండలం గుండ్ల మాచూనూర్ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి సర్పంచ్ శ్రీహరి ఆధ్వర్యంలో ముమ్మర చర్యలు చేపట్టారు. గ్రామంలోని ఎనిమిదవ వార్డులో నీటి సమస్య తలెత్తడంతో సమస్య పరిష్కారానికి నూతన పైప్లైన్ నిర్మాణం పనులు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.. రానున్న రోజుల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉండటంకోసం ముందస్తు చర్యగా గ్రామంలో పైప్ లైన్ల నిర్మాణం చేపట్టి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ శ్రీహరి తెలిపారు అదేవిధంగా గ్రామంలోని సమస్యలను ప్రాధాన్యతాపరంగా పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా గ్రామం పరిధిలోని పలు పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో లక్షల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న పాలకవర్గం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. గుండ్ల మాచర్లూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి గ్రామ ప్రజల సహకారం పాలకవర్గ సహకారంతో ముందుకు వెళ్లనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శంకర్ వార్డు సభ్యులు రమేష్, భద్రేజ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**